

ఏపీలో పెట్టుబడులకు తైవాన్ ఆసక్తి.. చంద్రబాబు, లోకేశ్ తో దిగ్గజ కంపెనీల ప్రతినిధుల భేటీ

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



మెలానియా ట్రంప్‌ని ఎక్కడ చంపాలి ఇరాన్ నుంచి వీడియో హెచ్చరిక

ప్రచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 149 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, గురువారం 30-07-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## ఇరాక్‌పై అమెరికా, సౌదీ సంయుక్త దాడులు



- ఇరాక్‌లో ఇరాన్ అనుకూల గ్రూపులపై అమెరికా, సౌదీ అరేబియా వైమానిక దాడులు
- డ్రోన్ దాడులకు ప్రతీకారంగానే ఈ చర్యలని ప్రకటించిన అమెరికా సెంట్రల్ కమాండ్
- ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులను విజయవంతంగా అడ్డుకున్న అమెరికా బలగాలు
- పశ్చిమాసియాలో 20కి పైగా అమెరికా యుద్ధ నౌకల మోహరింపు
- దాడులు ఆపకపోతే మరిన్ని సైనిక చర్యలు తప్పవని ఇరాన్‌కు హెచ్చరిక

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. తమ సైనికులు, సౌదీ అరేబియా ఇంధన వనరులే లక్ష్యంగా ఇరాన్ అనుకూల గ్రూపులు జరిపిన డ్రోన్ దాడులకు ప్రతిగా అమెరికా, సౌదీ అరేబియా బలగాలు సంయుక్త దాడులు చేపట్టాయి. తూర్పు ఇరాక్‌లోని ఇరాన్ మద్దతున్న గ్రూపులకు - మిగతా 2 లో

## 'పీఓకే నిరసనకారులు కూడా భారత్‌లాంటి శత్రువులే'

నోరుపారేసుకున్న పాక్ రక్షణ మంత్రి



- పీఓకే నిరసనకారులపై ఖవాజా ఆసిఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు
- 'భారత్‌లాంటి శత్రువులే' అంటూ నోరుపారేసుకున్న రక్షణ మంత్రి
- పాక్ భద్రతా బలగాల కాల్పుల్లో 32 మంది మృతి
- ఇప్పటివరకు 90 మందికిపైగా మృతి చెందినట్లు నివేదికలు
- ఈ తరుణంలో ఖవాజా వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు

పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో కొనసాగుతున్న ఉద్రిక్తతల మధ్య పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు మరోసారి తీవ్ర వివాదానికి దారితీశాయి. పీఓకేలో నిరసనలు చేపడుతున్న వారిని భారత్‌తో సమానంగా - మిగతా 2 లో

# హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం
- హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి
- ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ



హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా

### నీటి చుక్క వాడకుండా అత్యధిక ధాన్యం పండించిన తెలంగాణ



- కాళేశ్వరం విషయంలో బీఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు
- మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్‌కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు
- అన్నారం బ్యారేజ్‌కి రంధ్రాలు ఉన్నాయని CWPRS రిపోర్ట్ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటి చుక్క కూడా వాడకుండా భారతదేశంలోనే అత్యధికంగా ధాన్యం పండించిన రాష్ట్రం తెలంగాణ అని - మిగతా 2 లో

### రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది



- సింగరేణికి బొగ్గు బ్లాకులు కేటాయించాలనే విన్నపాలను పట్టించుకోవడం లేదన్న కవిత
- టీవీస్ జెన్‌కోను రంగంలోకి దింపడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్న
- ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు డ్రామా ఆడుతున్నారని విమర్శ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల తీరు వల్ల తెలంగాణకే - మిగతా 2 లో

### పీఓకేలో రక్తపాతం పాక్ బలగాల దాడిలో 40 మంది మృతి



- పీఓకేలో పాక్ సైన్యం దమనకాండ
- గత రెండు రోజుల్లో 40 మంది పౌరులు మృతి
- ఇది మారణకాండ అంటున్న స్థానిక నేతలు
- జూన్ నుంచి 100 మందికి పైగా హతమయ్యారని ఆరోపణ
- అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోవాలని డిమాండ్

పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో పరిస్థితి తీవ్ర ఉద్రిక్తంగా మారింది. అక్కడ నిరసనలు - మిగతా 2 లో

# రష్యన్ చౌక ఆయిల్‌పై టారిఫ్‌లు?

అమెరికా బిల్లుతో భారత్‌కు చిక్కులు!

- రష్యాపై కఠిన ఆంక్షల కోసం అమెరికా సెనేట్‌లో కీలక బిల్లు
- రష్యా నుంచి చమురు కొనే దేశాలపై 100 శాతం టారిఫ్‌లకు అవకాశం
- భారీగా రష్యా చమురు కొంటున్న భారత్‌పై తీవ్ర ప్రభావం పడే ఛాన్స్
- ఇంకా చట్టంగా మారని బిల్లు.. తుది నిర్ణయం అధ్యక్షుడిదే
- కొందరు చట్టసభ్యుల నుంచి వ్యతిరేకత.. బిల్లు భవిష్యత్తుపై అనిశ్చితి



రష్యాను ఆర్థికంగా దెబ్బతీయడమే లక్ష్యంగా అమెరికా సెనేట్ కీలక అడుగులు వేస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో రష్యాపై కఠిన ఆంక్షలు విధించేందుకు ఉద్దేశించిన ఒక బిల్లుపై ఓటింగ్ జరపనుంది. ఈ బిల్లు చట్టంగా

### రాహుల్ గాంధీ కుటుంబానికి బాబ్రీ మసీదుకు పట్టిన గతే

బీజేపీ ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యలు



- కర్ణాటక ఎమ్మెల్యే యశ్‌పాల్ సువర్ణపై ఎఫ్ఐఆర్ నమోదు
- బాబ్రీ మసీదు ఘటనను ప్రస్తావిస్తూ విమర్శలు
- కాంగ్రెస్ ఫిర్యాదుతో కేసు నమోదు
- వ్యాఖ్యలపై రాజకీయ దుమారం
- కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డిమాండ్

లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కుటుంబంపై వివాదాస్పద వ్యాఖ్యలు - మిగతా 2 లో

### ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ పకడ్బందీగా ఉండాలి



- జాబ్ కేలండర్-2026 రెండో దశ ఉద్యోగాల భర్తీకి కొత్త తేదీ ఖరారు
- సెప్టెంబర్ 15న 3,168 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల
- 3, 4 దశల్లోని 5,369 పోస్టులకు అక్టోబర్ 15న ప్రకటన
- ఉద్యోగాల భర్తీలో ఎలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికారులకు ఆదేశం
- మొత్తం 10,060 పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయం

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో ఎలాంటి న్యాయపరమైన, సాంకేతిక- మిగతా 2 లో

### ఏపీలో యువత ఆగ్రహం కట్టలు తెంచుకుంది



- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్
- అక్రమాలపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలన్న వైసీపీ
- జిల్లా కేంద్రాల్లో వైసీపీ విద్యార్థి, యువజన విభాగాల నిరసనలు
- ప్రభుత్వం యువత భవిష్యత్తును నాశనం చేస్తోందని జగన్ ఆరోపణ

ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ ప్రశ్నపత్రం లీకేజీ, స్పోర్ట్స్ కోటాలో జరిగిన అన్యాయం యువతలో- మిగతా 2 లో

# రైతులను ఆదుకోండి

# సీఎంకు సీపీఐ రామకృష్ణ వినతి

- ఎల్‌నినో ప్రభావంపై సీఎం చంద్రబాబుతో సీపీఐ రామకృష్ణ భేటీ
- 21 జిల్లాల్లో 54 శాతం వర్షపాత లోటు ఉందని వెల్లడి
- రైతులను ఆదుకుని ప్రత్యామ్నాయ పంటలు అందించాలని వినతి
- ఆగస్టు 3 నుంచి అవగాహన కార్యక్రమాలు చేపడతామన్న సీఎం



ఏపీలో ఎల్‌నినో ప్రభావం వల్ల నెలకొన్న వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులను తక్షణమే ఆదుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని కోరారు. ఈ మేరకు

అఖండ భూమి

గురువారం 30-07-2026

## ఏపీలో యువత ఆగ్రహం కట్టలు తెంచుకుంది

మొదటిపేజీ తరువాయి – వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. వైసీపీ విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత, ప్రజలతో కలిసి జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన నిరసన ర్యాలీలు విజయవంతమయ్యాయని జగన్ తెలిపారు. డీఎస్సీ అక్రమాలకు పూర్తి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని యువత బలంగా డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. పేపర్ లీకేజీ నుంచి స్పోర్ట్స్ కోటా నియామకాల వరకు జరిగిన ప్రతి అక్రమంపై సమగ్ర సీబీఐ విచారణ జరిపించాలని ఆయన కోరారు. చంద్రబాబు ప్రభుత్వం లీకులు, అక్రమాలతో ప్రతిభావంతులైన యువత భవిష్యత్తును అంధకారం చేసిందని, వారిని రోడ్డున పడేసిందని జగన్ ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు గానీ, మంత్రి లోకేశ్ గానీ నోరు మెదపకుండా ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు.

## రైతులను ఆదుకోండి.. సీఎంకు సీపీఐ రామకృష్ణ వినతి

మొదటిపేజీ తరువాయి – మంగళవారం అమరావతిలోని సచివాలయంలో ఆయన ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను రామకృష్ణ ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 జిల్లాల్లో 54 శాతం లోటు వర్షపాతం నమోదైందని, 249 మండలాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ప్రత్యామ్నాయ పంటల సాగు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి తగు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రామకృష్ణ విన్నపంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. తాగునీటి సమస్య తలెత్తకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ఆగస్టు 3వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రామకృష్ణ ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

## రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది

మొదటిపేజీ తరువాయి – గర్వకారణమైన సింగరేణి సంస్థ తన అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణి సంస్థకే బొగ్గు బ్లాకులను కేటాయించాలన్న విజ్ఞప్తులను పట్టించుకోకుండా... మణుగూరు పీకేవోసీపీ (గ్రాఖాజ్రా) బొగ్గు బ్లాక్ వేలం నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు. సింగరేణి నేరుగా వేలంలో పాల్గొంటుందని పైకి ప్రకటించిన ప్రభుత్వం, తెరవెనుక మాత్రం టీఎస్ జెన్‌కోను పోటీలోకి తెచ్చేలా కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తోందని కవిత మండిపడ్డారు. బొగ్గు తవ్వకాల్లో శతాబ్దాల అనుభవం, ప్రావీణ్యం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా.. ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను రేసులోకి దింపడం వెనుక ఉన్న మర్మమేమిటో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జెన్‌కో ద్వారా బొగ్గు బ్లాకులను దక్కించుకుని, ఆ తర్వాత అనుభవం లేదనే నెపంతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఈ ముసుగు డ్రామా ఆడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. సింగరేణి భవిష్యత్తు, అభివృద్ధిపై కిషన్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా నేరుగా కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ వేలం పోటీ నుంచి టీఎస్ జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం తప్పించాలని డిమాండ్ చేశారు.

## ఇరాక్‌పై అమెరికా, సౌదీ సంయుక్త దాడులు

మొదటిపేజీ తరువాయి – చెందిన స్థావరాలపై మంగళవారం వైమానిక దాడులు జరిపినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఒక ప్రకటనలో తెలిపింది. గత 72 గంటల్లో ఇరాన్‌కు చెందిన ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) ఆదేశాలతో 30కి పైగా డ్రోన్ దాడులు జరిగాయని, వాటికి బదులుగానే ఈ ఆపరేషన్ చేపట్టామని సెంట్‌కామ్ పేర్కొంది. అమెరికా, సౌదీ యుద్ధ విమానాలు ఈ దాడుల్లో పాల్గొన్నాయని, ఇరాన్ అనుకూల గ్రూపులు ఆయుధాలను నిల్వ ఉంచే ప్రదేశాలు, లాజిస్టిక్స్ కేంద్రాలను లక్ష్యంగా చేసుకున్నామని వివరించింది. అయితే, ఈ దాడుల్లో జరిగిన నష్టం లేదా ప్రాణనష్టం వివరాలను సెంట్‌కామ్ వెల్లడించలేదు. ఇదే సమయంలో, పశ్చిమాసియాలోని అమెరికా బలగాలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో దాడికి యత్నించిందని సెంట్‌కామ్ వెల్లడించింది. ఇరాన్ నుంచి ప్రయోగించిన అన్ని క్షిపణులను తమ రక్షణ వ్యవస్థలు విజయవంతంగా అడ్డుకున్నాయని, తమ బలగాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని స్పష్టం చేసింది. 2026 ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో ఇరాన్ అనుకూల గ్రూపులు అమెరికా పౌరులు, ఆస్తులపై 600కు పైగా దాడులకు ప్రయత్నించాయని సెంట్‌కామ్ గుర్తుచేసింది. "ఐఆర్‌జీసీ, దాని ఉగ్రవాద ప్రాక్సీ గ్రూపులు ఈ దాడులను వెంటనే నిలిపివేయాలి, లేదంటే అమెరికా సైన్యం నుంచి మరిన్ని ప్రతిస్పందనలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించింది. మరోవైపు, మధ్యప్రాచ్యంలో 20కి పైగా అమెరికా యుద్ధనౌకలు సైనిక కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నాయని సెంట్‌కామ్ తెలిపింది. ఇరాన్‌పై 'స్టీల్ వాల్ దిగ్బంధం'ను కఠినంగా అమలు చేస్తున్నట్లు, ఇందులో భాగంగా జులై 28 నాటికి 18 వాణిజ్య నౌకలను దారి మళ్లించినట్లు పేర్కొంది.

## రష్యన్ చౌక ఆయిల్‌పై టారిఫ్‌లు?

మొదటిపేజీ తరువాయి – మారితే, రష్యా నుంచి చౌకగా ముడి చమురును భారీగా కొనుగోలు చేస్తున్న భారత్ వంటి దేశాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ వెల్లడించింది. ఈ బిల్లు ప్రకారం, రష్యా నుంచి పెద్దమొత్తంలో చమురు, గ్యాస్ కొనుగోలు చేసే దేశాలపై 100 శాతం వరకు సుంకాలు విధించే అధికారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లభిస్తుంది. ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగిస్తున్న రష్యాకు ప్రధాన ఆదాయ వనరైన ఇంధన విక్రయాలను అడ్డుకోవడమే దీని ముఖ్య ఉద్దేశం. ఈ జాబితాలో భారత్, చైనా, జపాన్‌తో పాటు కొన్ని ఐరోపా దేశాలు కూడా ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి భారత్.. రష్యా నుంచి రాయితీ ధరలకు అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న దేశాల్లో ఒకటిగా నిలిచింది. ఈ బిల్లుకు 'లిండ్సే ఓ.గ్రాహమ్ సాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026' అని పేరు పెట్టారు. ఇది కేవలం రష్యానే కాకుండా, ఇరాన్‌ను కూడా లక్ష్యంగా చేసుకుంది. అమెరికా కాంగ్రెస్‌లో ఉక్రెయిన్‌కు గట్టి మద్దతుదారుగా నిలిచిన దివంగత సెనేటర్ లిండ్సే గ్రాహం అంత్యక్రియలు జరుగుతున్న రోజే ఈ ఓటింగ్ జరగడం గమనార్హం. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వాషింగ్టన్‌లో పర్యటిస్తున్నారు. అయితే, ఈ బిల్లు చట్టంగా మారడానికి ఇంకా చాలా సమయం పట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం సెనేట్‌లో జరుగుతున్నది కేవలం ఒక ప్రక్రియపరమైన ఓటింగ్ మాత్రమే. ఇది సెనేట్‌తో పాటు ప్రతినిధుల సభలోనూ ఆమోదం పొందిన తర్వాతే అధ్యక్షుడు ట్రంప్ వద్దకు వెళ్తుంది. ఒకవేళ చట్టంగా మారినా, టారిఫ్‌ల విధింపు వెంటనే జరగదు. వాటిని ఎప్పుడు, ఎవరిపై విధించాలనే విచక్షణాధికారం అధ్యక్షుడికే ఉంటుంది. ఈ బిల్లుకు ఇరాన్‌పై ఆంక్షలను జోడించడంతో అధ్యక్షుడు ట్రంప్ మద్దతు తెలిపారు. కానీ, కొందరు డెమోక్రటిక్ చట్టసభ్యులు దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారని రాయిటర్స్ పేర్కొంది. ఈ బిల్లు అధ్యక్షుడికి అపరిమిత టారిఫ్ అధికారాలను కట్టబెడుతుందని, ఇది మిత్రదేశాలను సైతం ప్రభావితం చేయవచ్చని, అమెరికా వినియోగదారులపై భారం పడుతుందని వారు వాదిస్తున్నారు. ప్రస్తుతానికి ఈ బిల్లు ప్రాథమిక దశలోనే ఉంది. దీని భవిష్యత్తు ప్రభావం కాంగ్రెస్ ఆమోదం, అమెరికా ప్రభుత్వ నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది.

## 'పీఓకే నిరసనకారులు కూడా భారత్‌లాంటి శత్రువులే'



మొదటిపేజీ తరువాయి – శత్రువులుగా చూస్తానంటూ నోరు పారేసుకున్నారు. పాకిస్థాన్ భద్రతా బలగాల కాల్పుల్లో గత రెండు రోజుల్లో పీఓకేలో కనీసం 32 మంది కశ్మీరీ నిరసనకారులు ప్రాణాలు కోల్పోయినట్లు వార్తలు వస్తున్న తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఓ వీడియోలో ఖవాజా ఆసిఫ్ మాట్లాడుతూ "అక్కడ నిరసన చేస్తున్న వారిని కూడా భారత్‌ను చూసినట్టే చూస్తాను. వాళ్లూ మా శత్రువులే" అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పీఓకేలో శాంతియుతంగా నిరసనలు చేస్తున్న ప్రజలను శత్రువులుగా చిత్రీకరించడం పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జూన్ 5 నుంచి పీఓకేలో హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు 90 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. మీర్‌పూర్ నగరంలో భద్రతా బలగాలు ప్రజలపై నేరుగా కాల్పులు జరుపుతున్న దృశ్యాలు, మృతదేహాలను వాహనాల్లో తరలిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో విస్తృతంగా చక్కర్లు కొడుతున్నాయి.

# ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ పకడ్బందీగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి – సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా నోటిఫికేషన్లు విడుదల చేయాలని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అధికారులను స్పష్టంగా ఆదేశించారు. జాబ్ కేలండర్–2026 అమలుపై ఆయన అధ్యక్షతన ఏర్పాటైన మంత్రుల బృందం బుధవారం ఉండవల్లిలోని ఆయన నివాసంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించింది. ఈ సమావేశానికి పలువురు మంత్రులు ఆన్‌లైన్ ద్వారా హాజరు కాగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సహా కీలక అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, వాటి భర్తీకి అనుసరించాల్సిన విధివిధానాలపై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రుల బృందానికి వివరించారు. జాబ్ కేలండర్–2026లో భాగంగా ప్రకటించిన 10,060 ఉద్యోగాలను మొత్తం నాలుగు దశల్లో భర్తీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా తొలి దశలో వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 1,523 అధ్యాపక పోస్టుల భర్తీకి ఈ ఏడాది మే 15నే నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని అధికారులు గుర్తు చేశారు. రెండో దశ కింద 3,168 పోస్టులకు వాస్తవానికి ఆగస్టు 15న నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉంది. అయితే, రాష్ట్రపతి ఉత్తర్వుల అమలులో ఎదురైన కొన్ని సాంకేతిక ఇబ్బందులు, ఉద్యోగ సంఘాల నుంచి వచ్చిన వినతుల నేపథ్యంలో ఈ ప్రక్రియలో స్వల్ప జాప్యం జరిగింది. ఈ కారణాలను పరిగణనలోకి తీసుకున్న మంత్రుల బృందం, రెండో దశ నోటిఫికేషన్‌ను సెప్టెంబర్ 15న విడుదల చేయాలని నిర్ణయించింది.

### 3, 4 దశల నోటిఫికేషన్లు అక్టోబర్‌లో

జాబ్ కేలండర్‌ను వేగంగా పూర్తి చేసేందుకు వీలుగా మూడు, నాలుగు దశల ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్‌ను ఒకేసారి అక్టోబర్ 15న విడుదల చేయాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. మూడో దశలో 2,388 పోస్టులు, నాలుగో దశలో 2,981 పోస్టులు భర్తీ చేయనున్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా శాఖల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖాళీలను భర్తీ చేయాలని, ఆ దిశగా అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. రెండో దశలో భర్తీ చేయనున్న 3,168 పోస్టుల్లో అత్యధికంగా 2,225 పోస్టులు హోంశాఖ పరిధిలోనే ఉన్నాయని అధికారులు తెలిపారు. గ్రూప్–1లో ప్రస్తుతం గుర్తించిన పోస్టుల సంఖ్యను మరింత పెంచాల్సిన అవసరం ఉందని మంత్రుల బృందం ఈ సందర్భంగా అభిప్రాయపడింది. మొత్తం 10,060 పోస్టుల భర్తీ ప్రక్రియలో ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా, సకాలంలో పూర్తి చేసి, ప్రతి ఏటా జాబ్ కేలండర్ విడుదల చేసే సంప్రదాయాన్ని కొనసాగించాలని లోకేశ్ దిశానిర్దేశం చేశారు. జాబ్ కేలండర్–2026కు సంబంధించిన పూర్తిస్థాయి ఖాళీల వివరాలను ఈ నెల 6న జరగనున్న కేబినెట్ సమావేశం ముందు ఉంచనున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు వంగలపూడి అనిత, పి. నారాయణ, కొండపల్లి శ్రీనివాస్, కందుల దుర్గేష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి షంషేర్ సింగ్ రావత్, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ రాజీవ్ కుమార్ మీనా, ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్, ఏపీపీఎస్సీ కార్యదర్శి రవి సుభాష్ పాల్గొన్నారు.

## కాళేశ్వరం నుంచి నీటి చుక్క వాడకుండా అత్యధిక ధాన్యం పండించిన తెలంగాణ

మొదటిపేజీ తరువాయి – భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టిన వారం రోజుల్లోనే లీక్ అయిందన్నారు. ఈ విషయం బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కి కూడా తెలుసునని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణారెడ్డి సహా అధికారులపై చర్యలు తీసుకోవాలని చెప్పినా పట్టించుకోలేదని అన్నారు. సుమారు మూడేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ప్రాజెక్టుకు రూ.16 వేల కోట్ల వడ్డీ రూపంలో కడుతున్నామని వివరించారు. కాళేశ్వరంపై బీఆర్ఎస్ పార్టీ పిచ్చి రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. కానీ ఆ ప్రాజెక్ట్‌తో తాము అలాంటి రాజకీయాలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ బాధ్యత లేకుండా మాట్లాడడం దురదృష్టకరమని అన్నారు. ఇసుకలో కాళేశ్వరం ఫౌండేషన్ వేశారని గుర్తు చేశారు. ఐఐటీ బాంబే ఆఫ్రి కంపెనీతో సాయిల్ టెస్ట్ చేయించామని పేర్కొన్నారు. బ్యారేజీలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయని.. అంటే అది ఓపెన్ చేస్తే ప్రజలకు ఏమైనా అయితే ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కక్కుర్తి, అసమర్థత వలన కాళేశ్వరం కూలిపోయిందని విమర్శించారు. అయితే కాళేశ్వరం విషయంలో తమకు రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. కాళేశ్వరం విషయంలో బిఆర్ఎస్ పార్టీ బూటకపు ప్రచారం చేస్తుందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజ్ నుంచి కన్నెపల్లి పంపు హౌస్‌కు18 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. అన్నారం బ్యారేజ్‌కి రంధ్రాలు ఉన్నాయని జస్టిస్ రిపోర్ట్ ఇచ్చిందని గుర్తు చేశారు. చీఫ్‌గా మొదట ప్రిలిమినరీ రిపోర్ట్ నవంబర్ 23 ఇచ్చిందని అన్నారు. కమీషన్ల కోసం ఫౌండేషన్ చూసుకోకుండా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌కు రూ. 1400 కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లు చెక్ రూపంలో ఇచ్చారని కల్వకుంట కవిత చెప్పారని..అది వాస్తవమని పేర్కొన్నారు. తనకు తెలిసి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్టు కూడా మేఘా సంస్థకు ఇవ్వలేదన్నారు. ఎన్డీఎస్ఏ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా సీబీఐకి లేఖ రాశామని చెప్పారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి 24 గంటల్లో సీబీఐ విచారణ జరిపిస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ధాన్యం కుంభకోణం చేసిన వారిని అరెస్ట్ చేస్తామన్నారు. రికార్డు టన్నులు తమ హయంలో పూర్తి చేసి ఎన్నికలకు వెళ్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

## పీఓకేలో రక్తపాతం.. పాక్ బలగాల దాడిలో 40 మంది మృతి

మొదటిపేజీ తరువాయి – తెలుపుతున్న పౌరులపై పాకిస్థాన్ బలగాలు జరిపిన దమనకాండలో గత రెండు రోజుల్లో కనీసం 40 మంది ప్రాణాలు కోల్పోయారు. డజన్ల కొద్దీ ప్రజలు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రాంతంలో తీవ్ర అశాంతి నెలకొన్న నేపథ్యంలో పాక్ సైన్యం విచక్షణారహితంగా వ్యవహరిస్తోందని స్థానిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. 'యునైటెడ్ కశ్మీర్ పీపుల్స్ నేషనల్ పార్టీ' (యూకేపీఎన్‌పీ) ఈ ఘటనలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నెల 27, 28 తేదీల్లో రావల్‌కోట్, మీర్పూర్ సహా పలు ప్రాంతాల్లో పాక్ బలగాలు జరిపిన దాడుల్లో 40 మంది పౌరులు మరణించారని, వందలాది మందిని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించింది. అంతేకాకుండా జూన్ 5 నుంచి ఇప్పటివరకు 100 మందికి పైగా పౌరులను పాక్ సైన్యం చంపేసిందని, వందల మందిని బలవంతంగా అదృశ్యం చేసిందని పేర్కొంది. ఇదిలా ఉండగా, జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) నేత సర్దార్ అమ్మాన్ ఖాన్ కూడా పాక్ సైన్యంపై విరుచుకుపడ్డారు. ఇది నిరాయుధులైన పౌరులపై జరిగిన 'మారణకాండ' అని ఆయన అభివర్ణించారు. "కేవలం రెండు రోజుల్లోనే పాక్ బలగాలు 38 మంది శాంతియుత నిరసనకారులను అత్యంత కిరాతకంగా చంపేశాయి" అని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. పీఓకేలో కొనసాగుతున్న ఈ నిరసనలు, ఇస్లామాబాద్ నియంత్రణకు ప్రత్యక్ష సవాలుగా మారాయి. ఈ ఘటనలపై ఐక్యరాజ్యసమితి, యూరోపియన్ యూనియన్ తక్షణమే స్పందించి, స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని, పౌరులను రక్షించాలని యూకేపీఎన్‌పీ డిమాండ్ చేసింది. ప్రస్తుతం పీఓకేలోని చాలా ప్రాంతాల్లో కమ్యూనికేషన్ వ్యవస్థలను పూర్తిగా నిలిపివేసి, కర్ఫ్యూ వాతావరణం విధించారు.

## రాహుల్ గాంధీ కుటుంబానికి బాబ్రీ మసీదుకు పట్టిన గతే

మొదటిపేజీ తరువాయి – చేసిన కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే యశ్‌పాల్ సువర్ణపై పోలీసులు కేసు నమోదు చేశారు. 1992లో బాబ్రీ మసీదు కూల్చివేసిన ఘటనను ప్రస్తావిస్తూ, కాంగ్రెస్ ఇదే తరహా రాజకీయాలు కొనసాగిస్తే రాహుల్ గాంధీ కుటుంబానికీ అదే పరిస్థితి వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. సామాజిక మాధ్యమాల్లో ప్రసంగం వీడియో వైరల్ కావడంతో కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఉడుపిలో నిర్వహించిన బీజేపీ కార్యక్రమంలో యశ్‌పాల్ సువర్ణ ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిపై ఉడుపి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అశోక్ కుమార్ కొడవూర్ ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ నమోదైంది. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విద్వేషాన్ని రెచ్చగొట్టేలా, బెదిరింపులకు పాల్పడేలా ఎమ్మెల్యే మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కర్ణాటక కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మంజునాథ్ భండారి తీవ్రంగా స్పందించారు. రాజ్యాంగాన్ని పరిరక్షిస్తానని ప్రమాణం చేసిన ప్రజాప్రతినిధి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ వివాదం, దేశవ్యాప్త నిరసనల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే రాహుల్ గాంధీపై బీజేపీ వ్యక్తిగత విమర్శలకు దిగుతోందని ఆరోపించారు. కార్యక్రమంలో ఉన్న ఇతర బీజేపీ ప్రజాప్రతినిధులు కూడా ఈ వ్యాఖ్యలను ఖండించకపోవడం ఆందోళనకరమని అన్నారు.

## కొత్త విద్యామంత్రిపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి – జోషిని రేపిస్టుల మద్దతుదారుడి అభివర్ణిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు. బిల్కిస్ బానో కేసులో దోషుల విడుదలను గతంలో సమర్థించిన వ్యక్తికి కీలకమైన విద్యాశాఖను ఎలా అప్పగిస్తారని ఆయన ప్రశ్నించారు. మంగళవారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, "నేరస్తులను సమర్థించే వ్యక్తి కంటే నీచమైన వ్యక్తి మరొకరు ఉండరు. ప్రహ్లాద్ జోషి నియామకం మన విద్యా వ్యవస్థకు, ప్రతి విద్యార్థికి అవమానకరం" అని వ్యాఖ్యానించారు. క్యాబినెట్‌లో ఇతర సమర్థులైన మంత్రులు ఉండగా, జోషినే ఎందుకు ఎంచుకున్నారో ప్రధాని సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. రాహుల్ సోదరి, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సైతం లోక్‌సభలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. గర్భిణిపై అత్యాచారం చేసిన వారి విడుదలను సమర్థించిన వ్యక్తికి కీలక పదవి ఇవ్వడం ద్వారా దేశంలోని కోట్ల మంది విద్యార్థినులకు ప్రధాని ఎటువంటి సందేశం పంపుతున్నారని ఆమె ప్రశ్నించారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనల నేపథ్యంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ బాధ్యతలను అప్పగించారు. 2018లో గుజరాత్ ప్రభుత్వం బిల్కిస్ బానో కేసులో 11 మంది దోషులను విడుదల చేయగా, అప్పట్లో కేంద్ర మంత్రిగా ఉన్న జోషి ఆ నిర్ణయాన్ని సమర్థించారు. దోషులు జైలులో సుదీర్ఘ కాలం గడిపారని, వారి ప్రవర్తన బాగుందని ఆయన పేర్కొనడం అప్పట్లో వివాదాస్పదమైంది. అయితే, 2024లో సుప్రీంకోర్టు ఈ విడుదలను రద్దు చేస్తూ తీర్పునిచ్చింది. మరోవైపు, కాంగ్రెస్ విమర్శలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. లోక్‌సభలో ప్రియాంక గాంధీ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిత్వ హననం కిందకు వస్తాయని ఆరోపించింది. ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవడంతో, స్పీకర్ ఓం బిర్లా ఆమె ప్రసంగంలోని కొన్ని భాగాలను సభ రికార్డుల నుంచి తొలగించాలని ఆదేశించారు.

# హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి



మొదటిపేజీ తరువాయి – కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని, ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా? ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## గురు పౌర్ణమి సందర్భంగా యోగ గురువులకు సన్మానం



**బెల్లంపల్లి జులై 29(అఖండ భూమి న్యూస్):** బుధవారం గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఈ సందర్భంగా బెల్లంపల్లి యోగ హాలులో వేద వ్యాసులకి,పతంజలి మహర్షి సూర్య భగవానునికి పూలమాలలు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించరు.అనంతరం ప్రారంభం నుంచి యోగా నేర్పిన సీనియర్ గురువులు రేవల్లి రాజలింగు కు తర్వాత మందమర్రికి యోగ మాస్టర్లు కొంపల్లి రమేష్,బర్ల సదానందం గార్ల ను సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా యోగ గురువులు,ఈ కార్యక్రమంలో గురు పౌర్ణమి విశేషం,అలాగే యోగ గురువుల ప్రాముఖ్యత,యోగ అర్థం,చిత్తవృత్తుల నివారణ,పంచ క్లేషాలు తొలగించుకోవడం ఎలా పంచ కోశాలు ఎలా మన ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి,అష్టాంగ యోగ ద్వారా ఎలా వ్యాధుల నుంచి బయటపడవచ్చు, అంతేకాకుండా మోక్షాన్ని పొందే అష్టాంగ మార్గం గురించి కొంత తెలియజేయడం జరిగింది.తర్వాత యోగ నేర్చుకున్న సాధకుల ఆరోగ్య పరిస్థితి మెరుగుదల గురించి కొంతమంది అనుభవాలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎనగందుల వెంకటేష్,సీనియర్ యోగా సభ్యులు చొక్కయ్య, గురువయ్య,ఇతర సీనియర్ సభ్యులు మహిళా సభ్యులు అందరూ పాల్గొని ఉత్సాహంగా గురుపూర్ణిమ వేడుకలు నిర్వహించుకున్నారు...

## గోవిందాపురంలో ఐకెపి కార్యాలయ భవనానికి శంకుస్థాపన

**గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నాం: సర్పంచ్ మందా కరుణ**



**బోనకల్, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** బోనకల్ మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామంలోని బీసీ కాలనీ--ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మించనున్న ఐకెపి (ఇందిరా క్రాంతి పథం) కార్యాలయ భవనానికి బుధవారం గ్రామ సర్పంచ్ మందా కరుణ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మందా కరుణ మాట్లాడుతూ, గోవిందాపురం ఎల్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గ్రామానికి ఐకెపి కార్యాలయ భవనం మంజూరు కావడం ఆనందదాయకమని పేర్కొన్నారు. భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు ఈ భవనాన్ని సద్వినియోగం చేసుకుని తమ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ కారంగుల చంద్రయ్య, పంచాయతీరాజ్ ఏఈ అశోక్, పంచాయతీ కార్యదర్శి కే. మురళి, వార్డు సభ్యులు ముత్తారపు రవి, జెట్టం వీరబాబు, కళ్యాణపు నాగేశ్వరరావు, షేక్ సైదా, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సునీత, మాజీ జెడ్పీటీసీ, బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ, మాజీ సర్పంచ్ బాబు, మహిళా సంఘాల ప్రతినిధులు శాంతి, కరుణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి వేడుకల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

**బోనకల్ షిరిడీ సాయిబాబా ఆలయంలో మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు ప్రత్యేక దర్శనం**



**బోనకల్, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** గురు పౌర్ణమి పవిత్ర పర్వదినాన్ని పురస్కరించుకుని బోనకల్ గ్రామంలోని శ్రీ షిరిడీ సాయిబాబా ఆలయంలో వేడుకలు అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు ఆలయాన్ని సందర్శించి షిరిడీ సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి, ఉపసర్పంచ్ బానోత్ కొండాతో కలిసి ఆలయంలో నిర్వహించిన గురు పౌర్ణమి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం సాయిబాబా వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు మాట్లాడుతూ, "గురు పౌర్ణమి భారతీయ సంస్కృతిలో అత్యంత విశిష్టమైన ఆధ్యాత్మిక పర్వదినం. గురువును దైవస్వరూపంగా భావించి ఆరాధించే ఈ రోజు ప్రతి ఒక్కరి జీవితానికి స్ఫూర్తినిచ్చేదిగా నిలుస్తుంది. షిరిడీ సాయిబాబా బోధించిన ప్రేమ, సేవ, మానవత్వం, సర్వమత సమానత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి. సాయిబాబా వారి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులు, ఐశ్వర్యం కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు పంపిణీ చేయగా, భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేనీ సుధాకర్ రావు, పార ప్రసాద్ , తాళ్లూరు జ్యోతి, రంగా అనురాధ.. తదితరులు పాల్గొన్నారు..

## పలు బస్తిలల్లో పర్యటించిన చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్





**బెల్లంపల్లి జులై 29(అఖండ భూమి న్యూస్):** రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బెల్లంపల్లి మున్సిపాల్టీ లోని బజార్ ఏరియా,పలు బస్తీలలో పర్యటించి భారీ వర్షాల కారణంగా ఇళ్ళు కూలిపోయిన బాధితులను పరామర్శించి,పడిపోయిన చెట్లను, నీరు నిలిచిన ప్రాంతాలను, డ్రైనేజీలను పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు అలాగే బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ మున్సిపల్ సిబ్బంది.పట్టణంలోని ప్రధాన రహదారిపై వర్షపు నీరు చేరి ప్రయాణికులకు,ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో మున్సిపల్ సిబ్బందిచే నాళాలను తెరిపించి వరద నీరు ఆగకుండా వెళ్లేలా చర్యలు తీసుకోవడం జరిగింది.అదేవిధంగా భారీ వర్షాలకు పలు బస్తీలలో భారీ వృక్షాలు నేల కూలడంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా మున్సిపల్ సిబ్బందిచే వాటిని తొలగించేలా చర్యలు చేపట్టడం జరిగింది.వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలు,బస్తీలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది.డ్రైనేజీల పూడికతీత,వరద నీటి మళ్లింపు పనులను వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించడం జరిగింది. అత్యవసర సమయాల్లో మున్సిపాలిటీ అధికారులను,సిబ్బందిని సంప్రదించాలని,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని వారు పేర్కొనడం జరిగింది.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బెల్లంపల్లి పట్టణ ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని చైర్ పర్సన్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ,ఆయా వార్డ్ ల మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం బిబిపేట సభ్యుల ఆషాడ మాస యాత్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్);** ఆషాడ మాసం సందర్భంగా బీబీపేట ఆర్యవైశ్య సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా బుధవారం భద్రాచలం తరలి వెళ్లారు. భద్రాచలం లో శ్రీరామచంద్ర స్వామిని పర్ణశాలలో సీతమ్మ నార చీరలు , మినీ అరుణాచలం దర్శనం చేసుకొని ప్రస్తుతం మేడారం సమ్మక్క, సారలమ్మ గద్దెలను దర్శించుకున్నారు, తదుపరి వరంగల్ లో భద్రకాళి అమ్మవారిని దర్శించుకుంటారు . బీబీపేట ఆర్యవైశ్య సంఘం సభ్యులందరూ కుటుంబ సమేతంగా ఆషాడమాస సందర్భంగా యాత్ర చేపట్టారు.

# మనో వేదనకు చెంది గుండెపోటుతో సెక్యూరిటీ గార్డ్ మృతి



**బెల్లంపల్లి జులై,29(అఖండ భూమి న్యూస్):** పై అధికారి వేధింపులు తాళలేక మనోవేదనకు గురై సింగరేణిలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డ్ కార్మికుడు కేశబోయిన కుమారస్వామి గుండెపోటుకు గురై మృతి చెందినట్లు కుమారస్వామి కుటుంబ సభ్యులు, తోటి సెక్యూరిటీ గార్డ్ కార్మికులు ఆరోపించారు.మృతుడి కుటుంబ సభ్యులు,తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తికి చెందిన కేశ బోయిన కుమారస్వామి సింగరేణి డిపార్ట్మెంట్లో ఔట్సోర్సింగ్ విధానంలో సెక్యూరిటీ గార్డ్ గా గోలేటిలో నిధులు నిర్వహిస్తున్నాడు.ఇటీవల రాత్రి సమయంలో కుమారస్వామి పనిచేస్తున్న ప్రదేశంలో దొంగలు చోరీకి ప్రయత్నించగా దొంగ దొంగ అంటూ కుమారస్వామి అరిచాడు.దీంతో దొంగలు పారిపోవడం జరిగింది. అనంతరం పై అధికారులకు మృతుడు కుమారస్వామి సమాచారం ఇవ్వగా వారు వచ్చి విచారణ జరిపి అక్కడ ఎలాంటి వస్తువు దొంగతనానికి గురి కాలేదని ధ్రువీకరించినట్లు తెలిపారు. అయినప్పటికీ వీరిపై అధికారి ఒకరు, మృతుడు కుమారస్వామిని మరి కొంతమందిని బాధ్యులను చేస్తూ వారిని రెండు రోజులపాటు పనికి రాకుండా చేయడం జరిగింది.దీంతో మనస్థాపానికి గురైన కుమారస్వామి గత రెండు రోజులుగా అదే విషయమై కుటుంబ సభ్యులకు,తోటి సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు చెప్పుకుంటూ మనోవేదనకు గురయ్యాడని తెలిపారు.చేయని తప్పుకు తనని బాధ్యులు చేశాడని నిత్యం బాధపడుతూ ఉన్నాడని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ క్రమంలో ఈనెల 28న కుమారస్వామి గుండెపోటుకు గురయ్యాడని ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు తెలిపారు.కుమారస్వామి మృతదేహన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గెల్లి రాజలింగు,బండి రాము,బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రెవెల్లి విజయ్ సందర్శించి నివాళులు అర్పించారు.అనంతరం ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు ఫోన్ ద్వారా మృతుడి మరణం,అధికారుల వేధింపుల గురించి వారికి వివరించినట్లు తెలిపారు.కుమారస్వామి మృతికి అతనిపై అధికారి వేదింపులే కారణమని వారు ఆరోపిస్తూ మృతుడి కుటుంబానికి న్యాయం జరిగేలా నష్టపరిహారం ఇవ్వాలని,అదేవిధంగా మృతుడి భార్యకు ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో మృతుడికి న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని వారు పేర్కొన్నారు...

# సింగరేణి కార్మికుడి మరణానికి బాధ్యులు ఎవరు



**బెల్లంపల్లి జులై 29(అఖండ భూమి న్యూస్):** శాంతి ఖని గనిలో ఆలర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న బి.రవికుమార్ బుధవారం ఉదయం చాతిలో నొప్పి రావడం ద్వారా ఉదయం సుమారు సుమారుగా 7. 25 నిమిషాలకు బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రికి తీసుకురావడం జరిగినది.అతనిని పరిశీలించిన డాక్టర్ ఈసిజి తీసిన తర్వాత మూడు ఇంజక్షన్లు ఇచ్చి అత్యవసర చికిత్స నిమిత్తము మంచిర్యాల ప్రవేట్ టచ్ ఆసుపత్రికి రెఫర్ చేయడం జరిగినది,అక్కడికి చేరుకోక ముందే అతను మరణించడం జరిగింది.ఇతని చావుకు బాధ్యులెవరు బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రి నందు కార్డియాలజిస్ట్ లేనందువలన ఈ సంఘటన జరిగినది.గత రెండు మూడు నెలల క్రితం డైరెక్టర్ ఫా బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రిని శిలాఫలకం ఓపెన్ చేసి బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి ని పూర్వ వైభవాన్ని తీసుకొస్తానని ప్రభాగాలు పలికిన నామమాత్రంగానే ఉన్నది.బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రి కి మంగళవారం ఈ.ఎన్.టి అలాగే సైకాలజిస్ట్,గురువారం ఆర్తో, గైనకాలజిస్ట్,స్కిన్ కు సంబంధించిన డాక్టర్లు వస్తూ ఉంటారు,కానీ రెగ్యులర్ డాక్టర్లు మాత్రం నామమాత్రంగానే ఉన్నారు.గత రెండు సంవత్సరాల క్రితం శాసనసభ్యులు కొత్తగూడెం సిఎంఓ ని బెల్లంపల్లికి పిలిపించి జె.ఏ.సి.నాయకుల సమక్షంలో చర్చించడం జరిగింది.అప్పటినుండి ఇప్పటివరకు మన శాసనసభ్యులు సింగరేణి ఏరియా ఆసుపత్రిని పట్టించుకోకపోవడం విడ్డూరం. ఇప్పటికైనా సింగరేణిలో గెలుపొందిన గుర్తింపు సంఘం, ప్రాతినిధ్య సంఘం నాయకులు చోరువా తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతేకాకుండా రెగ్యులర్ గా స్త్రీలకు సంబంధించిన డాక్టర్లను నియమించాలని అలాగే కార్డియాలజిస్ట్ డాక్టర్లు కూడా నియమించాలి.అందుబాటులో లేకపోవడం ద్వారానే ఈరోజు బి. రవికుమార్ మరణం నిదర్శనం అన్నారు.ఈరోజు జరిగిన సంఘటన విషయమై స్థానిక సూపరిడెంట్ ను జే.ఏ.సీ నాయకులు కలిసి సమాచారం తెలుసుకోవడం జరిగినది.బి. రవికుమార్ మరణానికి పూర్తి బాధ్యత సింగరేణి యాజమాన్యమే వహించవలసి ఉంటుందని,జే.ఏ.సీ నాయకులు సింగరేణి యాజమాన్యాన్ని,అలాగే సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇట్టి విషయమై న్యాయ విచారణ జరిపించాలని హెచ్చరిస్తున్నామన్నారు.బి. రవికుమార్ బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రి నందే మరణించి ఉంటారని ఆపోహలు ఉన్నాయి తమ బాధ్యత నుండి తప్పుకోడానికి మాత్రమే మంచిర్యాల ప్రవేట్ టచ్ ఆసుపత్రికి పంపినట్లు ఆపోహలు ఉన్నవి ఎందుకనగా బెల్లంపల్లి పరిధిలో పోస్టుమార్టం చేయాల్సిన బాడీని మంచిర్యాల సివిల్ ఆస్పత్రికి తరలించడం ద్వారా అతని కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.బి.రవి కుమార్ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాం లేనిపక్షంలో సింగరేణి ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాము అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో టీఎస్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి టీ.మని రామ్ సింగ్,టీడీపీ పట్టణ అధ్యక్షులు గజ్జి దుర్గయ్య,(ఎస్ జీ కే ఎస్)సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మరొకసారి మానవత్వం చాటుకున్న : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి...!

**బాధితురాలికి నిమ్స్‌లో రూ. 2.50 లక్షల ఎల్.ఓ.సి అందజేత!**



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం, చండూరు మండలం గుండ్రపల్లి గ్రామానికి చెందిన పందుల యాదయ్య భార్య పద్మ వారం రోజుల క్రితం హఠాత్తుగా తీవ్రమైన బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యారు..కుటుంబసభ్యులు ఆమెను తక్షణమే చికిత్స నిమిత్తం ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు..అయితే, అత్యవసర వైద్య సేవలు పొందడం ఆర్థికంగా భారం కావడంతో పాటు ఆసుపత్రి ఖర్చులు పెరిగిపోవడంతో కుటుంబం తీవ్ర మానసిక, ఆర్థిక వేదనకు గురైంది..ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా నాయకులు వెంటనే స్పందించారు..బాధిత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కాసాల జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లారు. రాజ్ గోపాల్ రెడ్డి తక్షణమే స్పందించి, బాధితురాలికి హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడానికి ప్రత్యేక చొరవ తీసుకుని వెంటనే బెడ్ కేటాయించేలా చర్యలు చేపట్టారు..ఈ క్రమంలోనే కాసాల జనార్ధన్ రెడ్డి ప్రత్యేక కృషితో మరియు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో పద్మ మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వపరంగా రూ. 2,50,000/-, (రెండు లక్షల యాభై వేల రూపాయలు) విలువైన ఎల్.ఓ.సి మంజూరైంది..బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి, యువజన నాయకులు కాసాల నాగిరెడ్డి, ఉయ్యాల నరేందర్ స్వయంగా ఆసుపత్రికి వెళ్లి, చికిత్స పొందుతున్న పద్మను పరామర్శించారు..ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుని, మంజూరైన రూ. 2.50 లక్షల ఎల్.ఓ.సి పత్రాన్ని బాధిత కుటుంబసభ్యులకు నేరుగా అందజేశారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... "కష్టకాలంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ ముఖ్యాశయమని, బాధితురాలికి మెరుగైన వైద్యం అందించి పూర్తి ఆరోగ్యంతో తిరిగి ఇంటికి వచ్చే వరకు తగిన సహాయ సహకారాలు అందిస్తామని" హామీ ఇచ్చారు..కష్టసమయంలో తక్షణమే స్పందించి, నిమ్స్‌లో బెడ్ ఇప్పించడంతో పాటు పెద్ద మొత్తంలో ఎల్.ఓ.సి మంజూరు చేయించి ప్రాణదాతగా నిలిచిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి, నిరంతరం అండగా నిలిచిన కాసాల జనార్ధన్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులకు బాధిత కుటుంబసభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు....

## భారీ వర్షాలు, మెరుపుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా యంత్రాంగం, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి..**

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్..**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్);** జిల్లాలో రాబోయే రోజుల్లో భారీ వర్షాలు, ఈదురుగాలులు, మెరుపులు సంభవించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే అత్యంత ప్రాధాన్యమని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ అధికార యంత్రాంగం జారీ చేసే సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. వర్షాల సమయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నదులు, వాగులు, చెరువులు, కాలువలు వంటి నీటి ప్రవాహ ప్రాంతాల్లోకి వెళ్లవద్దు. వరద నీటిని దాటే ప్రయత్నం చేయడం ప్రమాదకరం. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తమ భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి" అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపోయిన విద్యుత్ తీగల సమీపంలో ఉండరాదని, మెరుపులు పడే అవకాశం ఉన్న సమయంలో బహిరంగ ప్రదేశాల్లో గుంపులుగా నిలబడకుండా సురక్షిత భవనాల్లో ఆశ్రయం పొందాలని సూచించారు. అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకుండా ఉండాలని, రహదారులు జారుడు స్వభావం కలిగి ఉండే అవకాశం ఉన్నందున ప్రయాణాల్లో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. కలుషితమైన ఆహారం, తాగునీటిని ఉపయోగించకుండా ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లా అత్యవసర నియంత్రణ కేంద్రాన్ని (కంట్రోల్ రూమ్) 24 గంటలు పనిచేసేలా ఏర్పాటు చేశామని, అవసరమైన సహాయక చర్యలకు అన్ని శాఖలను సిద్ధంగా ఉంచినట్లు వెల్లడించారు. వరదలు, భారీ వర్షాల వల్ల ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా వెంటనే స్పందించేందుకు ఎస్‌డీఆర్ఎఫ్ (ఎస్ డి ఎఫ్ సి) బృందాలను సిద్ధంగా ఉంచాం. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలి" అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ఆర్అండ్‌బీ శాఖ అధికారులు రహదారుల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని, పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతకు చర్యలు చేపట్టాలని, పంచాయతీరాజ్ అధికారులు గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. గొర్రెల కాపరులు, పశుపోషకులు తమ పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే గ్రామ, మండల అధికారులకు లేదా జిల్లా నియంత్రణ కేంద్రానికి సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. అత్యవసర సంప్రదింపు నంబర్లు జిల్లా నియంత్రణ కేంద్రం: 8468220069 అగ్నిమాపక శాఖ: 101 కాల్ చేయగలరు అని అన్నారు.

## షబ్బీర్ అలిని దోమకొండ మహంకాళి బోనాల పండుగకు ఆహ్వానం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో జరిగే మహంకాళి బోనాల పండుగకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ ను ఆహ్వాన పత్రిక బుధవారం అందించారు. ఆదివారం దోమకొండలో జరిగే మహంకాళి బోనాల పండుగకు ముఖ్య అతిథిగా షబ్బీర్ అలిని ఆహ్వానించారు. ప్రతి ఏటా నిర్వహించే మహంకాళి బోనాల జాతరకు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరుగుతుంది. ప్రతి ఏటా మాదిరిగా ఈ ఏడాది పట్టు వస్త్రాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పెద్దిరెడ్డి పెద్దారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆశ బోయిన శ్రీనివాస్, అనంతరెడ్డి, అండెం శంకర్ రెడ్డి, కూలిపోయిన రమేష్, నిమ్మ రాజేశ్వరి, బాలరాజు పాల్గొన్నారు

## పొలిటికల్ సైన్స్ గెస్ట్ లెక్చరర్ పోస్టు దరఖాస్తు గడువు పొడిగింపు

**వర్షాల ఉధృతి నేపథ్యంలో ఈనెల 31వ తేదీ వరకు అవకాశం**

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఖాళీ**

**ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**




**బెల్లంపల్లి జులై 29(అఖండ భూమి న్యూస్):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీడపీజీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను డిగ్రీ బి.ఎ.ఆనర్స్ పొలిటికల్ సైన్స్ ఇంగ్లీష్ మీడియం సబ్జెక్టు అలాగే పీజీ ఎం.ఏ.పొలిటికల్ సైన్స్ ఇంగ్లీష్ మీడియంలో బోధించడానికి ఇంగ్లీష్ మీడియం బ్యాక్ గ్రౌండ్ కలిగిన అభ్యర్థులు ఈనెల 31వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. దరఖాస్తు గడువు ఈనెల 29వ తేదీ వరకు ఉండగా ముసురు వర్షాల నేపథ్యంలో మరో రెండు రోజులపాటు జూలై 31 వరకు గడువు పొడిగించినట్లు చెప్పారు.సంబంధిత సబ్జెక్టులో 55 శాతం (ఎస్సీ/ఎస్టీలకు 50%) మార్కులతో ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అయితే పీహెచ్డీ,నెట్,సెట్ వంటి అత్యున్నత విద్యార్హతలు కలిగిన వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.ఈ సబ్జెక్టు బోధించే అభ్యర్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కూడా ఉండాలని చెప్పారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ మరియు డెమోలను మంచిర్యాలలోని ప్రభుత్వ ఐడి డిగ్రీ కళాశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఐడి కళాశాల ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకు ఇంటర్వ్యూ మరియు డెమో తేదీలను అభ్యర్థులకు తెలియజేస్తామని పేర్కొన్నారు.అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ చెప్పారు. ఇతర వివరాలకు 9959269975 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు...

# ఇంటింటికీ సంక్షేమం... ప్రతి హామీ అమలే

# కూటమి ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్

రాతన కొత్తూరులో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే





**తుగ్గలి, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలం రాతన కొత్తూరు గ్రామంలో నిర్వహించిన "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగుతోందన్నారు. "తల్లికి వందనం" పథకం ద్వారా అర్హులైన ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం అందిస్తూ పేద కుటుంబాల విద్యాభారాన్ని తగ్గిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ఒకే కుటుంబానికి పరిమితమైన ప్రయోజనాలను ప్రస్తుతం అర్హత కలిగిన ప్రతి విద్యార్థికి అందించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం ప్రజా సంక్షేమానికి నిదర్శనమని చెప్పారు. సామాజిక పింఛన్లను ప్రతి నెల ఒకటో తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే అందజేస్తూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు గౌరవప్రదమైన జీవనం కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే "అన్నదాత సుఖీభవ" ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు మహిళలు, యువత, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, నిరుద్యోగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు సహా అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గత ఐదేళ్లలో అభివృద్ధి నిలిచిపోయిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సంక్షేమాన్ని ఇంటింటికీ, అభివృద్ధిని గ్రామ గ్రామానికీ చేరవేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించడంతో పాటు, వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పత్తికొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, టీడీపీ మండల కన్వీనర్ తిరుపాల్ నాయుడు, మనోహర్ చౌదరి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీడీపీ ఇంటింటి ప్రచారంతో జగన్ వైసీపీ దుకాణం క్లోజే: ప్రత్తిపాటి

సూపర్-6తో చంద్రబాబు ప్రజల మనసులు గెలిచారుః.

కూటమి ప్రజా విజయాలు. అభివద్ధి, సంక్షేమం ఓర్వలేకే జగన్ డీఎస్సీపై బురదజల్లుతున్నాడు

ప్రజా ప్రభుత్వ అద్భుత విజయాలపై ప్రజల్లో చైతన్యం వస్తే.. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయాలకు తిరుగుండదు

పట్టణంలో టీడీపీ ఇంటింటి ప్రచారానికి శ్రీకారం చుట్టిన ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట జులై 29 (అఖండ భూమి న్యూస్):** రెండేళ్లలో చంద్రబాబు నాయకత్వంలో కూటమిప్రభుత్వం సాధించిన అద్భుత విజయాలపై ప్రజల్ని చైతన్యవంతుల్ని చేసేదుకు, జగన్..వైసీపీ విషప్రచారాన్ని తిప్పికొట్టేందుకే టీడీపీ ఇంటింటి ప్రచారం చేపట్టిందని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి ఆయన పట్టణంలోని 10, 19 వార్డుల్లో టీడీపీ డోర్ టూ డోర్ ప్రచారం చేపట్టారు. కూటమి నాయకులతో కలిసి ప్రజల ఇళ్లకు వెళ్లిన ప్రత్తిపాటి..ప్రజా ప్రభుత్వ విజయాలను ఏకరువు పెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కష్టం, ముందుచూపు, అనుభవానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ ల అసమాన పాలనా సంస్కరణలు తోడవడం నిజంగా రాష్ట్రానికి, ప్రజలకు గొప్ప వరమని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. జగన్ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించినా, ప్రజలపై లక్షల కోట్ల పన్నులభారం మోపినా, ప్రధాని మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ దేశంలో లేని అభివృద్ధి, సంక్షేమాన్ని నిత్యం ప్రజలకు పంచుతున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**సూపర్-6 పథకాలతో చంద్రబాబు ప్రజల మనసులు గెలిచారు..**

పేదలో సేవలో పేరిట సామాజిక పింఛన్లు, తల్లికి వందనం, అన్నదాతా సుఖీభవ, దీపం-2, స్త్రీ శక్తి, అన్న క్యాంటీన్లు సహా పలు సంక్షేమ పథకాల అమల్లో చంద్రబాబు దేశానికే మార్గదర్శిగా నిలిచి, ప్రజల మనసులు చూరగొన్నారని ప్రత్తిపాటి తెలిపారు..

**జగన్.. వైసీపీ మంచిని ఓర్వలేకే.. డీఎస్సీపై దుష్ప్రచారం..**

మంచిని, అభివృద్ధిని ఓర్చుకోలేని ఏకైక రాజకీయ నాయకుడు ప్రపంచంలో జగన్ ఒక్కరేనని, రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనా విజయాలు, తిరుగులేని అభివృద్ధి, సంక్షేమంపై ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. ఐదేళ్లు డీఎస్సీ అమలు చేయకుండా, జాబ్ క్యాలెండర్ పేరుతో యువతను దారుణంగా మోసగించిన జగన్, సిగ్గులేకుండా.. మెగా డీఎస్సీతో 16,348 ఉపాధ్యాయ ఉద్యోగాలిచ్చిన లోకేశ్ కృషిని తప్పుపట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 45 రోజుల టీడీపీ ఇంటింటి ప్రచారాన్ని పార్టీశ్రేణులు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని,, కూటమి పార్టీల ఐక్యత, ఆత్మీయతను సమగ్రంగా వివరించాలన్నారు. టీడీపీ జోష్ తో త్వరలోనే జగన్ వైసీపీ దుకాణాన్ని శాశ్వతంగా మూసేస్తాడని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. డీఎస్సీలో ఎంపిక కాని అభ్యర్థుల్ని జగన్ తన విష ప్రచారానానికి వాడుకుంటున్నాడన్నారు. జగన్ అలాంటి అభివృద్ధి నిరోధకుడు. అవినీతి పరుడు. ప్రజానాయకుడు లోకేశ్ రాజీనామాను కోరడం సిగ్గుచేటన్నారు.

**ప్రజల్ని చైతన్యం చేస్తేనే స్థానిక పోరులో కూటమి హవా కొనసాగుతుంది..**

ఇంటింటికి తెలుగుదేశంలో ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న అంతులేని అభిమానం, ఆదరణ స్పష్టంగా కనిపిస్తున్నాయని, పార్టీ శ్రేణులు కరపత్రాలతో సరిపెట్టకుండా కూటమి రెండేళ్ల విజయాల్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేని రీతిలో సాంకేతికత, సమర్థతతో ప్రచార హోరు పెంచాలని ప్రత్తిపాటి టీడీపీ శ్రేణులకు సూచించారు.కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు అమర రమాదేవి, ముల్లా కరిముల్లా, మండవ వెంకట రావు, సయ్యద్ రఫీ, షేక్ అజారుద్దీన్, షేక్ అబ్దుల్లా భాష, షేక్ అబ్దుల్ మజీద్, మజారుద్దీన్, జానీ భాష, ధరియవలి, కరిముల్లా, యేసుదాసు, రమేష్, శివయ్య, అబ్దుల్ రెహమాన్, బాజీ, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ నినో దృష్ట్యా రైతాంగం సాగులో నూతన విధానాలు చేపట్టాలి: ప్రత్తిపాటి

డ్రిప్, స్ప్రింక్లర్ విధానాలతో తక్కువ నీటితో ఎక్కువ ఉత్పత్తులు సాధించడంపై దృష్టి పెట్టాలి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాల్ని సద్వినియోగం చేసుకోవాలి.

బీసీల ఆర్థిక సామాజిక అభ్యున్నతికి చంద్రబాబు అనేక పథకాలు ప్రవేశపెట్టారు.

యడ్లపాడు బీసీ కాలనీలో టీడీపీ ఇంటింటి ప్రచారంలో ప్రత్తిపాటి.





**చిలకలూరిపేట జులై 29 (అఖండ భూమి న్యూస్):** ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులు తక్కువ నీటితో ఎక్కువ ఫలితాలు సాధించడంపై దృష్టి పెట్టాలని, కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాల్ని సద్వినియోగం చేసుకోవాలని, డ్రిప్.. స్ప్రింక్లర్ విధానం వైపు మొగ్గ చూపాలని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం ఆయన యడ్లపాడు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సబ్సిడీతో ఒక రైతు పొందిన ట్రాక్టర్ ను ప్రారంభించి, దానిపై ముందుకు సాగుతూ ప్రజలకు అభివాదం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనతో ఎల్ నినో ప్రభావంపై అధికార యంత్రాంగం రైతుల్ని చైతన్యవంతం చేయాలని, సరికొత్త సాగు విధానాలపై వారిని సన్నద్ధం చేయడానికి ఇదే మంచి సమయమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు.తెలుగుదేశంలో బీసీలకు ప్రత్యేక స్థానముంటుందని, చంద్రబాబు బలహీనవర్గాల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి అనేక పథకాలు ప్రవేశ పెట్టారని ప్రత్తిపాటి చెప్పారు. నేతన్నలు, మత్స్యకారులు, కల్లుగీత కార్మికులు, విశ్వ, నాయీ బ్రాహ్మణులు ఇలా ప్రతి వర్గం సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక పథకాలు ప్రవేశపెడుతున్న నాయకుడు చంద్రబాబేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు.కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, పోపురి రాఘవయ్య, మద్దినేని సుబ్బారావు, పోపూరి రామారావు, వెంకయ్య, కాకుమాను చంటి, రామయ్య, ప్రభుదాస్, బందేల శ్రీనివాసరావు, బలరాం, కొండలు, అంజేశ్వరరావు, టీడీపీ నాయకులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు ఈ సీజన్లో ఎల్ నినో ప్రభావం వలన తీవ్రమైన ప్రతికూల ప్రభావం



**యర్రగొండపాలెం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు మండలంలోని వాదంపల్లి ఆమని గుడిపాడు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ,గ్రామాలలో సాగుచేసిన పంటల వివరాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సీజన్లో ఎల్ నినో ప్రభావం వలన తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. కావున పంటల బీమా లో నమోదు చేసుకుని పంటకు భద్రత కల్పించవలసినదిగా కోరారు. వాతావరణ ఆధారిత పంటల భీమా పథకం కింద ప్రత్తి పంట ఎకరానికి 2100 రూపాయలు ప్రీమియం చెల్లించాలి. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకం లో ఎకరానికి కంది పంటకు 430 రూపాయలు, మినుము పంటకు 205 రూపాయలు, ఎండుమిరపకు 4500 రూపాయలు ప్రీమియం చెల్లించవలసి ఉంటుంది. ప్రీమియం చెల్లించవలసిన ఆఖరి తేదీ జూలై 31 అని తెలియజేశారు. ప్రీమియం చెల్లించడానికి రైతులు సమీపంలోని మీసేవ కేంద్రం లేదా కామన్ సర్వీస్ సెంటర్లను సంప్రదించాల్సిందిగా కోరారు. సొంత భూమి ఉన్న రైతులతో పాటుగా సాగుదారుల హక్కు కార్డులు పొందిన కవులు రైతులు కూడా ఈ పథకానికి అర్హులు. లోన్ తీసుకున్న వారితో పాటు బ్యాంకు రుణాలు లేని రైతులు కూడా స్వచ్ఛందంగా నమోదు చేసుకోవచ్చు. రైతులు తమ ఆండ్రాయిడ్ ఫోన్లో ౹ావీఖీదీ ఖజూజూ డౌన్లోడ్ చేసుకుని సొంతగా రిజిస్టర్ చేసుకోవచ్చు.అర్హులైన ప్రతి రైతు పంటల బీమా లో నమోదు చేసుకొని ప్రకృతి వైపరీత్యాలనుంచి ఆర్థిక భద్రత పొందవలసినదిగా సూచించారు. పంట వేసిన ప్రతి రైతు కచ్చితంగా పంట నమోదు చేయించుకోవాల్సిందిగా కోరారు. ఈ ఖరీఫ్ సీజన్ నుండి ప్రభుత్వం వారి ఆదేశాల ప్రకారం యూరియా మరియు డిఏపి ఎరువులను ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారానే కొనుగోలు చేయాలి. రైతు సేవ కేంద్రాలలో రైతులకు కావలసిన యూరియా అందుబాటులో ఉంది. కావలసిన రైతులు సంబంధిత రైతు సేవ కేంద్రంలో సంప్రదించవలసినదిగా కోరారు. ప్రతికూల వాతావరణం దృష్ట్యా రైతు సోదరులందరూ తొందరపడి దీర్ఘకాలిక పంటలను సాగు చేయకుండా స్వల్పకాలిక మరియు నీటిని తక్కువగా వినియోగించే పంటలు సాగు చేయవలసినదిగా సూచించారు. ఎక్కడ కూడా యూరియా కొరత రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అని తెలియజేశారు. అనంతరం రైతులు సాగు చేసిన ప్రత్తి పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ 100 శాతం పూర్తి

అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్);** ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఎన్యూమరేషన్ ఫారమ్‌ల (ఈ ఎఫ్ ఎస్) ప్రక్రియను 100 శాతం విజయవంతంగా పూర్తి చేసినందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను, సిబ్బందిని అభినందించారు. నియోజకవర్గంలో మొత్తం 2,28,503 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,06,220 మంది (90.25 శాతం) ఈఎఫ్ఎస్ డిజిటైజేషన్ పూర్తి చేశారు. మిగిలిన 22,283 మంది (9.75 శాతం) ఓటర్లకు సంబంధించిన ఫారమ్‌లు అందుబాటులో లేకపోవడంతో "అన్‌కలెక్టెడ్ ఫార్మ్స్"గా నమోదు చేయడం ద్వారా మొత్తం 2,28,503 మంది ఓటర్లకు సంబంధించిన ప్రక్రియను 100 శాతం పూర్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, నిర్దేశిత గడువులో లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ విజయానికి కృషి చేసిన ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, బీఎల్‌వోలు, సూపర్వైజర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు మరియు సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఎన్నికల ప్రక్రియలో నాణ్యతను, పారదర్శకతను కొనసాగిస్తూ భవిష్యత్‌లో కూడా సమర్థవంతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# హై స్కూల్ షెడ్డు నిర్మాణానికి విరాళం అందజేసిన గ్రామ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జూలై 30 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అభివృద్ధికి మరో ముందడుగు వేశారు. హై స్కూల్ కు మంగళవారం ఇచ్చిన మాట ప్రకారం స్టేజ్ షెడ్ రేకుల నిర్మాణం కోసం షెడ్ వెల్డర్‌ను పిలిపించి స్థలాన్ని పరిశీలించి కొలతలు తీసుకున్నారు. ఈ షెడ్డు రేకుల నిర్మాణానికి తనవంతుగా విరాళం అందజేసిన గ్రామ సర్పంచ్ జీడిపల్లి నరసింహారెడ్డి, షెడ్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అడ్వాన్స్‌గా రూ. 50,000 అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జీడిపల్లి నర్సింహారెడ్డి ,ఉపసర్పంచ్ కోలా బాలాగౌడ్, స్కూల్ చైర్మన్ తగిరంచ సౌజన్య, హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్ దేవోల్లా రాములు, వార్డు సభ్యులు బట్టింకి రాజు, జనాపాల శ్రీకాంత్, దువ్వాళ పరమేష్, పెరమండ్ల నరసింహులు,బిజెపి పార్టీ గ్రామ అధ్యక్షులు ఏశీకొళ్ల బాల్ నర్సు, గ్రామ పంచాయతీ సెక్రటరీ లావణ్య ,కారోబార్ గంగరాజు, ఫిల్డ్ అసిస్టెంట్ కొంగల భూమేష్, గ్రామ ప్రజలు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం





**గోకవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** గోకవరం మండలం రంపయ ర్రంపాలెం గ్రామంలో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయం వద్ద ఈరోజు 3,000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ శిరిడి సాయి గురు పౌర్ణమి సందర్భంగా బాబా వారికి ప్రత్యేక పూజలు అందించి అభిషేకాలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ వాళ్ళు తెలిపారు సూరంపాలెం ప్రాజెక్ట్ చైర్మన్ ఉంగరాల రాము అన్నదాన నిమిత్తం 15 రైస్ బస్తాలు అందించారు అలాగే సాయిబాబా ఆలయానికి 21,000 రూపాయిలు విలువ చేసే 50 కుర్చీలు ఉంగరాల లక్ష్మణరావు జ్ఞాపకార్థం వారి కుమారుడు లక్ష్మి ఫౌండేషన్ అధినేత ఉంగరాల గణేష్ బహుకరించారు పాటి రాజా బిర్యాని కి 5 బస్తాలు రైస్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు సమ్మెట్ల అన్నవరం నవనాసి విష్ణు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# కూటమి పాలనలో పార్టీలకు అతీతతంగా ప్రజారోగ్య రక్షణకు ప్రాధాన్యత : ప్రత్తిపాటి

సీఎం. ఆర్.ఎఫ్, ఎల్.ఓ.సీ నగదు సాయం పంపిణీ చేసిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట జులై 29 (అఖండ భూమి న్యూస్):** గత ప్రభుత్వం ప్రజల్ని పార్టీలు, ప్రాంతాలు, కులాలు, మతాలుగా విభజించి సంక్షేమాన్ని అమలు చేసిక, కోలుకోలేని విధంగా దెబ్బతిన్నదని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు చెప్పారు. బుధవారం ఆయన తన నివాసంలో 50 మంది లబ్ధిదారులకు రూ.17.85 లక్షల విలువైన సీఎం. ఆర్.ఎఫ్ చెక్కుల్ని స్వయంగా అందచేశారు. తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ప్రతిపక్ష పార్టీ నాయకుడైన విష్ణు నాయక్ కు రూ.1,34,346ల విలువైన ఎల్.ఓ.సీ అందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా ప్రజారోగ్యం, సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జార్వార్ ఆడక స్వాములు, సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, మండలల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నేతలు మద్దిబోయిన శివ, ముల్లా కరిముల్లా, అమర రమాదేవి, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

గురువారం 30-07-2026

# చెంచు గిరిజనులను రైతులుగా తీర్చిదిద్దడమే ఆదర్శ సశీస్థధ్యేయం

ఆదర్శ సశీస్థ ఆధ్వర్యంలో గిరిజన రైతులకు బోర్ వేల్ ఏర్పాటు



**దోర్నాల జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా దోర్నాల మండలం బలిజేపల్లి గ్రామంలో రైతులకు సాగు నేటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆదర్శ సంస్థ ఆధ్వర్యంలో బోరు ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సందర్భంగా ఆదర్శ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి రామకృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి చెంచు గిరిజనులు వ్యవసాయం చేసుకొనుటకు సాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న గిరిజన రైతులకు శాశ్వత పరిష్కారం కొరకు గిరిజనుల పొలాలలో బోర వెల్ ను ఏర్పాటు చేయడం జరిగింది. దీనివల్ల బలిజేపల్లి గ్రామ చెంచు గిరిజనులకు వ్యవసాయ ఉత్పత్తి పెరగడంతో పాటు గిరిజన రైతులు ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన తెలిపారు చెంచు గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు సాగునీటి సదుపాయాలు సహజ వనరుల పరిరక్షణ ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం ప్రకృతి వ్యవసాయం చేపించడం ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సంస్థ డైరెక్టర్ రామకృష్ణ తెలియజేయడం జరిగింది.

# ప్రజలు నకిలీ పెట్టుబడి కంపెనీల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఎర్రగొండపాలెం సర్కిల్ పరిధిలోని దోర్నాల, ఎర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల ప్రజలకు విజ్ఞప్తి




**యర్రగొండపాలెం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కొంతమంది వ్యక్తులు వివిధ కంపెనీల పేర్లను ఉపయోగిస్తూ, ప్రజలను ఆకర్షించే విధంగా కొంత మొత్తాన్ని డిపాజిట్ చేస్తే, నిర్ణీత కాలంలో రెట్టింపు మొత్తాన్ని చెల్లిస్తామని హామీలు ఇస్తూ డబ్బులు వసూలు చేసి మోసం చేస్తారు.ఇలాంటి ఆకర్షణీయమైన హామీలను నమ్మి ప్రజలు తమ కష్టార్జిత సొమ్మును తెలియని వ్యక్తులు లేదా అనుమానాస్పద కంపెనీల వద్ద పెట్టుబడిగా పెట్టి మోసపోవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ఇటువంటి సంస్థలు లేదా వ్యక్తులు మొదట్లో కొంత మొత్తాన్ని తిరిగి చెల్లించి ప్రజల్లో నమ్మకం కలిగించినప్పటికీ, ఆ తర్వాత పెద్ద మొత్తాలను సేకరించి మోసం చేసే అవకాశం ఉన్నందున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. పెట్టుబడి పెట్టే ముందు సంబంధిత కంపెనీ/సంస్థ యొక్క చట్టబద్ధత, రిజిస్ట్రేషన్, అనుమతులు మరియు విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు.ఇలాంటి సంస్థలు లేదా వ్యక్తుల చేతిలో ఎవరైనా మోసపోయినట్లయితే, ఆలస్యం చేయకుండా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అందిన ఫిర్యాదులను స్వీకరించి, వాస్తవాలను పరిశీలించి, నేరం జరిగినట్లు తేలితే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి, "తక్కువ సమయంలో డబ్బు రెట్టింపు" వంటి అత్యాశపూరిత హామీలను నమ్మకుండా తమ కష్టార్జిత సొమ్మును కాపాడుకోవాలని ఎర్రగొండపాలెం సర్కిల్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పోటీ పరీక్షలు రాసే విద్యార్థుల కీ ఉచిత గైడెన్స్

జేఏసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ దేవలూటి శంకర్

**మార్కాపురం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ దేవలూటి శంకర్ ఆగష్టు నెలలో 7వ తేదీ అనగా శుక్రవారం , శనివారం 8, 9 ఆదివారం వరకు వరుసగా 3 రోజుల పాటు విజయవాడ లోని తన కార్యాలయంలో అందుబాటులో ఉండనున్నారు. రెండు తెలుగు రాష్టాలకి సంబంధించిన వివిధ పోటీ పరీక్షలకు గ్రూప్ 1, గ్రూప్ 2, డిఎస్సీ, టెట్, రైల్వే, యస్ ఐ, పోలీస్, వంటి ఇతర పరీక్షలకు సంసిద్దశీ అవుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు, వారికీ కావలసిన ఉచిత గైడెన్స్ ను ఉచితంగా అందించనున్నారు అవసరం అయినా, గైడెన్స్ అవసరం అనుకున్న అభ్యర్థులు ఈ మంచి అవకాశంను 3 రోజుల పాటు పూర్తి ఉచితంగా వినియోగించకోవచ్చు అని అని అయన ఒక ప్రకటనలో తెలియజేసారు, సంప్రదించవలసిన సమయం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు మొబైల్ నెశీబర్స్ : 8096646072, పర్సనల్ నెంబర్ : 6304339529

# బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



**యర్రగొండపాలెం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం లో బుధవారం వ్యాస పౌర్ణమి (గురు పౌర్ణమి) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు అయ్యలరాజు యోగేశ్వరరావు అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.. ముందుగా కాశీ విశ్వేశ్వర స్వాములకు జగద్గురువు ఆది శంకరుల వారికి పురోహితులు దేవులపల్లి మంజునాథ్,తోటపల్లి సత్యనారాయణ గార్లు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గురుపౌర్ణమి సందర్భంగా బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పండితులు, బ్ర.శ్రీ వేదమూర్తులైన కౌతా వీరాంజీనేయ శర్మగారిని సన్మానించారు..ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బ్రాహ్మణ పెద్దలు మాట్లాడుతూ చరిత్రలో గురువుకు విశిష్టమైన స్తానం ఉందని ,అజ్ఞానాంధకారాన్ని తొలగించి జ్ఞానమనే జ్యోతులను వెలిగించేవాడే గురవని,వ్యాస మహర్షి వేదాలను సంస్కరించి భారతీయ సంస్కృతిని పరిరక్షణకు కృషి చేశారని,మహా పురుషులు చూపిన సన్మార్గంలో నడవడం నేటి సమాజం అలవాటు చేసుకోవాలని అన్నారు..ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు గోపాలుని చెన్న కేశవరావు,అన్నమరాజు మురళి కృష్ణ,కాసులనాటి సత్యనారాయణ, తాళ్లపల్లి శ్రీనివాసులు,మర్రి రామచంద్రరావు,కాసులనాటి అమరేశ్వర ప్రసాద్,గోపాలుని ప్రసాద్,నుదురుపాటి వెంకటేశ్వర్లు, వనుకూరి శేషగిరి రావు,చక్కిలం నాగరాజు,నానా.నాగేశ్వరరావు తాళ్లపల్లి రమణ,అన్నరాజు వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

# కాట్రావులపల్లి ఫిషర్మెన్ కోఆపరేటివ్ సొసైటీలో తొలి ఏడాదికే రికార్డు డివిడెంట్

305 మంది సభ్యులకు ఒక్కొక్కరికి 2600 రూపాయల చెల్లింపు



**కాకినాడ జిల్లా, జగ్గంపేట, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం కాట్రావులపల్లి ఫిషర్మెంట్ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ నెంబర్ బి 33 ఆధ్వర్యంలో చైర్మన్ కాకరపల్లి కామేశ్వరరావు అధ్యక్షతన సమావేశం జరిగింది.

**సమావేశంలో తీసుకున్న ప్రధాన నిర్ణయాలు మరియు హైలెట్స్:**

**రికార్డు డివిడెంట్ పంపిణీ:** సొసైటీ లో ఈ వార్షిక సంవత్సరం లాభాలు సాధించింది. సంఘ సభ్యులందరికీ ప్రోత్సాహకంగా ఒక్కొక్కరికి 2600 రూపాయల చొప్పున డివిడెంట్ చైర్మన్ కామేశ్వరరావు అందజేశారు. మొత్తం 305 మంది సభ్యులకు ఈ మేరకు లబ్ధి చేకూరింది .

**చెరువుల అభివృద్ధిపై దృష్టి:** రాబోయే సంవత్సరానికి సంఘం పరిధిలోని చెరువుల అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. మౌలిక సదుపాయాలు మెరుగుపరచి ఉత్పత్తి పెంచాలని తీర్మానించారు.

**చేప పిల్ల పెంపకం ప్రణాళిక:** వచ్చే సీజన్ కోసం నాణ్యమైన చేప పిల్లల పెంపకం, సరైన సమయంలో వదలడం, వ్యాధుల నివారణ చర్యలపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. సభ్యులందరికీ సాంకేతిక అవగాహన కల్పించాలని నిర్ణయించారు.

**సభ్యుల సంక్షేమే లక్ష్యం:** సొసైటీ ద్వారా వచ్చే ఆదాయాన్ని నేరుగా సభ్యులకు చేరేలా పారదర్శకంగా పనిచేస్తామని చైర్మన్ స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో సొసైటీ చైర్మన్ కాకరపల్లి కామేశ్వరరావు, సెక్రటరీ కానేటి కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ పల్లపాటి కామరాజు, పులపకూర చంద్రరావు, వల్లూరి సూరిబాబు, కాటే గంగారావు, మాధబోయిన మురళీకృష్ణ, చీకట్ల వీరభద్రరావు, రొయ్య రాంబాబు తో పాటు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# "పేరుకే మేజర్ పంచాయతీ... ప్రజలకు మాత్రం నరకయాతనే!"

"ఎర్రగొండపాలెం అభివృద్ధి ఎక్కడ? ప్రజల కష్టాలకు అంతెక్కడ?"

మెడబలిమి వెంకటేశ్వరరావు ఎర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి



**యర్రగొండపాలెం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా: ఎర్రగొండపాలెం మేజర్ పంచాయతీగా ఉన్నప్పటికీ, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకూ తీవ్ర రూపం దాల్చడం అత్యంత బాధాకరమని ఎర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు."చెత్త కుప్పలు -- దోమల దండయాత్ర -- కరెంటు కోతలు... ఇదేనా మేజర్ పంచాయతీ?" అని ఆయన ప్రశ్నించారు. పారిశుధ్యం పూర్తిగా కుంటుపడి వీధులన్నీ చెత్తతో నిండిపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమల విజృంభణతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని,తరచూ విద్యుత్ కోతలతో విద్యార్థులు,వ్యాపారులు, ఉద్యోగులు,సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు."జాతీయ రహదారులా... లేక మట్టి రోడ్లా?" అనే స్థాయికి రహదారులు మట్టి దిబ్బలుగా మారిపోయాయని,డివైడర్ల వెంబడి మరియు రోడ్ల పైన మట్టితో నిండిన రహదారులపై ప్రయాణించడం ప్రజలకు ప్రాణసంకటంగా మారిందని పేర్కొన్నారు. "పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఎర్రగొండపాలెం" అని విమర్శించారు."ప్రచారాల్లో అభివృద్ధి... వాస్తవంలో ప్రజల అవస్థలు" అనే పరిస్థితి ఎర్రగొండపాలెంలో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. "పేరుకు మేజర్ పంచాయతీ... పనితీరులో మాత్రం ఘోర వైఫల్యం!" అంటూ పాలకుల పనితీరును తీవ్రంగా తప్పుబట్టారు."ప్రజల ప్రాణాలతో చెలగాటమా? పారిశుధ్యం, విద్యుత్, రహదారులపై పాలకుల మౌనం ఎందుకు?" అని ప్రశ్నిస్తూ, ప్రజల సమస్యలపై బాధ్యతాయుతంగా స్పందించాల్సిన వారు మౌనం వహించడం దురదృష్టకరమని అన్నారు."అభివృద్ధి మాటల్లోనేనా? ఎర్రగొండపాలెం ప్రజల ఆవేదనకు సమాధానం చెప్పండి!" అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, తక్షణమే పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం, నిరంతర విద్యుత్ సరఫరా కల్పించడం,జాతీయ రహదారులను అత్యవసరంగా మరమ్మతు చేయాలని కోరారు."ఎర్రగొండపాలెం ప్రజల సహనం పరీక్షించొద్దు... సమస్యలకు వెంటనే పరిష్కారం చూపండి!" అని హెచ్చరిస్తూ, ప్రజల సమస్యలను విస్మరించి ప్రచారాలకే పరిమితమైతే కాంగ్రెస్ పార్టీ ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి వెనుకాడదని ఆయన స్పష్టం చేశారు.

# ఎన్నాళ్లు ఎన్నేళ్లు బాలరం రోడ్డు కష్టాలు!

వర్షాకాలంలో నరకయాతన చూస్తున్న ప్రయాణికులు

అష్ట కష్టాలతో దూర ప్రాంతాలకు వెళ్తున్న విద్యార్థులు







**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఎన్నాళ్ళు ఎన్నేళ్లు ఈ రోడ్డు కష్టాలు అని బాలరం ప్రాంతీయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో బాలవరం రహదారి పై సుమారు 6 పంచాయితీలు ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తూ ఉంటారు అయితే ఈ రహదారి రెండు దశాబ్దాల క్రితం నిర్మించినప్పటికీ అప్పటినుండి నేటి వరకు ఎటువంటి మరమ్మతులు చేపట్టకపోవడంతో కనీసం ద్విచక్ర వాహనమైన వెళ్లేందుకు వీలు లేకుండా గుంతల పడి దర్శనమిస్తుంది . అత్యవసర సమయాల్లో 108 వంటి వాహనాలు కూడా వచ్చేందుకు వీలు లేకుండా ఈ రహదారులు అద్వానంగా తయారయ్యాయి. ఎక్కడపడితే అక్కడ భారీ స్థాయిలో గుంతలు ఏర్పడడంతో వాహనదారులు అనేక వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఆరు పంచాయతీల ప్రజలు తోపాటు విద్యార్థులు దూర ప్రాంతాలైన నర్సీపట్నం వెళ్లేందుకు రహదారి సక్రమంగా లేకపోవడంతో అనేక అగచాట్లు పడుతున్నారు. ఈ రోడ్లు మరమ్మతులు చేపట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు నిరసనలు చేపట్టినప్పటికీ అధికారులకు ప్రజాప్రతినిధులకు కనీసం చీమకుట్టినట్లయినా లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సిపిఐ నాయకులు చేసిన నిరసనలు నేపథ్యంలో ఉన్నతాధికారులు, పోలీస్ అధికారులు వారితో మాట్లాడుతూ త్వరలోనే మీ రోడ్డు సమస్య పరిష్కారం అవుతుందని చెబుతూ కాలయాపన చేస్తున్నారు తప్ప రోడ్డు మరమ్మతులు చేపట్టే పరిస్థితి కానరావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ బాలారం రోజులో తట్టెడు మట్టి కూడా వెయ్యిని దుస్థితి నెలకొందని ఆరోపణలు వినిపిస్తున్నారు. వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో ఈ ప్రాంతంలో వివిధ పదవులు అలంకరించిన నాయకులు ఈ రోడ్డుపై నిత్యం ప్రయాణించినప్పటికీ కనీసం ఈ రహదారి దుస్థితి గురించి పట్టించుకునే నాధుడే పరువయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ప్రభుత్వంలోనైనా రోడ్డు మరమ్మతులు చేపడతారని గంపెడు ఆశతో ఎదురుచూస్తున్న ప్రజానీకానికి నిరాసే మిగులుతుంది తప్ప రోడ్డు మరమ్మతులు చేపట్టడం లేదన్నారు. ఇప్పటికే రోడ్డు అస్తవ్యస్తంగా ఉండి అనేక అగచాట్లు ఎదుర్కొంటున్న నేపథ్యంలో బాలరం ఏకలవ్య పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం తో పాఠశాలలో వినియోగించే నీరంతా రోడ్డుపై ప్రవహించడంతో బురద కాలువగా మారి మరింత అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఏకలవ్య పాఠశాల సమీపంలో ఏర్పడిన గుంత వద్దకు ద్విచక్ర వాహనదారులు వచ్చి వాటిని తోసుకొని వెళ్ళవలసిన దయనీయ దుస్థితి నెలకొంది అంతేకాకుండా అక్కడ వెదజల్లే దుర్గంధ వాసనతో ప్రయాణికులు ప్రజలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో ఇటీవల పర్యటించిన పాడేరు మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి దృష్టికి ఈ రహదారి సమస్య ఆ ప్రాంత ప్రజలు తెలియజేసిన నేటికీ ఆ సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా తయారయిందని మరికొందరు విమర్శిస్తున్నారు.

**బాలవరం రోడ్డు వెంటనే మరమ్మతులు చేపట్టాలి**

జనసేన పార్టీ నాయకులు "గంటా శివాజీ" అనేక ఏళ్లుగా అద్వాన స్థితిలో దర్శనమిస్తున్న బాలారం రహదారిని మరమ్మతులు చేపట్టి ఈ ప్రాంత ప్రజలు కష్టాలు తీర్చాలని జనసేన పార్టీ నాయకులు గంటా శివాజీ ప్రభుత్వాన్ని అధికారులను వేడుకున్నారు. ఈ రహదారి దుస్థితి వల్ల అనేక ప్రమాదాలు సంభవించడంతో ఇప్పటికే అనేకమంది గాయాలు బారిన పడ్డారని తెలిపారు. ఆరు పంచాయతీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సత్వర తీసుకుని రహదారిని మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ సమస్య పరిష్కారం కాకుంటే నేరుగా పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని గంటా శివాజీ తెలిపారు.

# సాధారణ కాన్పుల్లో రాష్ట్రంలో నంబర్-1గా యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రి

జూన్‌లో 150 ప్రసవాలు..అందులో 86 సాధారణ కాన్పులు

ప్రజల ఆదరణతో రాష్ట్రవ్యాప్తంగా తొలి స్థానం సాధించాం

మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యాదిద్యా



**యర్రగొండపాలెం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రి మరో ఘనతను సొంతం చేసుకుంది. గత జూన్--2026 నెలలో ఆస్పత్రిలో మొత్తం 150 ప్రసవాలు విజయవంతంగా నిర్వహించగా, వాటిలో 86 సాధారణ (నార్మల్) కాన్పులు జరగడం విశేషం. రాష్ట్రంలోని 239 డీఎస్‌హెచ్ ఆసుపత్రిలో సాధారణ కాన్పుల నిర్వహణలో యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రి తొలి స్థానంలో నిలవడం జిల్లా ప్రజలకు గర్వకారణమైంది. ఈ సందర్భంగా దేవర యాదిద్యా మాట్లాడుతూ ప్రజల విశ్వాసం, వైద్య సిబ్బంది సమిష్టి కృషితో యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రి రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు.గత జూన్-2026 నెలలో యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రి లో మొత్తం 150 ప్రసవాలు జరిగాయని తెలిపారు. వాటిలో 86 సాధారణ కాన్పులు (నార్మల్ డెలివరీలు) కాగా, మిగిలినవి సిజేరియన్ ద్వారా నిర్వహించామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 239 డీఎస్‌హెచ్ ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ కాన్పుల నిర్వహణలో యర్రగొండపాలెం ఏరియా ఆసుపత్రికి తొలి స్థానంలో నిలవడం ఎంతో సంతోషకరమైన విషయమని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యాదిద్యా వెల్లడించారు.

**వైద్యులు -- నర్సింగ్ సిబ్బంది కృషికే ఈ ఘనత**

ఈ విజయానికి గైనకాలజీ విభాగం సీనియర్ వైద్యులు డాక్టర్ సుభాషిణి, డాక్టర్ శివానంద్, డాక్టర్ లత, మెడికల్ సూపరింటెండెంట్ డా. దేవర యాదిద్యా, అలాగే అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది అందరి సమిష్టి కృషే కారణమని తెలిపారు. 24 గంటలూ ప్రసూతి సేవలు అందిస్తూ, సాధ్యమైనంత వరకు సాధారణ కాన్పులు జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు.

**గర్భిణులు అపోహలు వీడి ప్రభుత్వ సేవలను వినియోగించుకోండి**

గర్భిణులు ఎటువంటి అపోహలకు లోనుకాకుండా గర్భధారణ ప్రారంభం నుంచే క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకుని, ప్రసవ సమయం రాగానే యర్రగొండపాలెం ఏరియా వైద్యశాలలో అందుబాటులో ఉన్న నాణ్యమైన వైద్య సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ దేవర యాదిద్యా విజ్ఞప్తి చేశారు. ఆస్పత్రిలో అందుతున్న సేవలపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేలంకలో ఇంటింటికి తెలుగుదేశం

# ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

2 ఏళ్లలో ఒక్క వేలంక గ్రామంలోనే 9 కోట్ల 16 లక్షల సంక్షేమం అందించిన కూటమి ప్రభుత్వం





**కాకినాడ జిల్లా కిర్లంపూడి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సంక్షేమం అభివృద్ధి నమ్మకం అనే నినాదంతో కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇంటింటికి తిరుగుతూ అభివృద్ధి కరపత్రాలు పంచుతూ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల హైస్కూల్ ను పరిశీలించి విద్యార్థులకు కావాల్సిన వసతుల గురించి అడిగారు. మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి నాణ్యమైన భోజనం అందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన సమస్యలు విని వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని అన్నారు. పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యలపై చూపిస్తున్న చిత్తశుద్ధి వల్లే ఈరోజు ప్రతి గ్రామానికి నిధులు వస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచితే చంద్రబాబు వచ్చాక ప్రతి పైసా ప్రజల అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారని తెలిపారు. చిల్లంగి నుండి పెద్దాపల్లి వయా వేలంక 3.25 కిలోమీటర్ల రోడ్డుకు 2 రెండు కోట్ల14 లక్షలతో నిధులు మంజూరు అయ్యాయని మొదటి టెండర్ లో ఎవరూ రాకపోవడంతో రెండవ టెండర్ కు పిలుపునిచ్చామని త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

రెండు సంవత్సరాల్లో వేలంక గ్రామానికి అందించిన సంక్షేమం వివరాలు:

వ్యవసాయ సహాయం 576 మందికి 51 లక్షల 20 వేల 93 వేల 500 రూపాయలు

పెన్షన్లు 6 కోట్ల 20 లక్షల 93 వేల 500 రూపాయలు

ఇళ్ల నిర్మాణం 542 మందికి 1 కోటి 40 లక్షల 90 వేల రూపాయలు

రైతు భరోసా 503 మందికి 80 లక్షల 48 వేల రూపాయలు

ఆటో డ్రైవర్లు 31 మందికి 4 లక్షల 65 వేల రూపాయలు

మొత్తం 9 కోట్ల 16 లక్షల 63 వేల 500 రూపాయలు సంక్షేమం అందించాము. ఇదే కూటమి ప్రభుత్వ నిబద్ధత అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు, కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, కుంచే రాజా తోట గాంధీ, జనపరెడ్డి సుబ్బారావు, భూపాలపట్నం ప్రసాద్, చదరం చంటి బాబు, కుర్ల చినబాబు, గుడాల రాంబాబు, బత్తుల సత్తిబాబు, కంచుమర్తి రాఘవ, గండే చెల్లారావు స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రజలుపాల్గొన్నారు.

# చెరుకుపల్లి మండలం గూడవల్లి గ్రామంలో “పొలం పిలుస్తోంది” కార్యక్రమం

ఏం డి ఫారుక్.






**చెరుకుపల్లి, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** చెరుకుపల్లి మండలంలోని గూడవల్లి గ్రామంలో ఈరోజు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో “పొలం పిలుస్తోంది” కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎం డీ ఫారుఖ్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. కె. మృదుల, ప్రిన్సిపల్ సైంటిస్ట్ (ఉప్పు నీటి పరిశోధన స్థానం, బాపట్ల) మరియు డా. ఎన్. కామాక్షి, శాస్త్రవేత్త పరిశోధన స్థానం, బాపట్ల) హాజరయ్యారు. కార్యక్రమంలో గూడవల్లి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా. జ్యోత్స్న, ాాజూ అధ్యక్షులు శ్రీ ఎ. నరేంద్ర కుమార్, ఔఖా అధ్యక్షులు శ్రీ జి. రామాంజనేయ వర ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు బి.డి. రామకృష్ణ, బి. మణికంఠ, గ్రామ వ్యవసాయ సహాయకులు శివసాయి తేజ, సి. హెచ్. సుమ, గ్రామ ప్రగతిశీల రైతులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి వీణ ఫారుఖ్ ఇపుడు నమోదైన వర్షపాతం, ఈ ఖరీఫ్ సీజన్‌లో ఉండవచ్చునని ఊహించబడుతున్న వర్షపాతం గురించి వివరాలు పంచుకున్నారు. అలాగే, కృష్ణా డెల్టాకు నీటిని అందించే ప్రధాన జలాశయాల్లో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వల పరిస్థితి గురించి రైతులకు పరిచయం చేసి, నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. డా. కె. మృదుల వరి పంటకు, అలాగే అపరాలు, జొన్న, రాగి వంటి ప్రత్యామ్నాయ పంటలకు అవసరమయ్యే నీటి పరిమాణాన్ని శాస్త్రసంబంధంగా వివరించారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను పరిగణలోకి తీసుకొని ఆగస్టు 15 వరకు ఎవ్వరూ వరి సాగు ప్రారంభించవద్దని, ఆ రోజు తరువాత నీటి లభ్యతను అంచనా వేసి వరి లేదా ప్రత్యామ్నాయ పంటలపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. అదనంగా, ప్రత్యామ్నాయ పంటలు సాగుపరంగా బాగుంటే ఉపయోగపడే సరైన రకాలను వివరించారు. డా. ఎన్. కామాక్షి వరి సాగు చేయాల్సిన పరిస్థితి ఉంటే తక్కువ కాలపరిమితి గల వరి రకాలు ఎం టి యు -1224, బీపీటీ -3082, ఎం టి యు -1282, బీపీటీ -5204 వంటి రకాలను రైతులు ఎన్నుకోవాలని సూచించారు. అలాగే పేసర, జొన్న, రాగి వంటి తక్కువ నీటి అవసరం కలిగిన పంటలను పరిశీలించమని సూచిస్తూ, వర్షాభావ పరిస్థితేను దృష్టిలో పెట్టుకోవాలని అభిప్రాయపడ్డారు. రైతులు గ్రామాల్లో మురుగు నీటి పారుదల సౌకర్యాలు తగినంతగా లేవని, అలాంటి ప్రాంతాల్లో పెసర, జొన్న లేదా రాగి సాగిస్తే భారీ వర్షాల సమయంలో మురుగు నీరు నిలిచి పంటలు నష్టపోవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై శాస్త్రవేత్తలు స్థానిక నేల స్వభావం, నీటి పారుదల సామర్థ్యాలు మరియు భూగర్భ జల స్థాయిలను పరిగణలోకి తీసుకుని పంట ఎంపిక చేయాలని, అవసరమైతే నీటి పారుదల మెరుగుపర్చే ప్రణాళికలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతుల సందేహాలకు సంబంధించి ప్రత్యామ్నాయ మొక్కల విత్తన, సాగు పద్ధతులు, నీటి వినియోగ నియంత్రణ, మరియు భూసారూప్య పరిమాణాలపై నిర్విరామంగా సూచనలు మరియు సూచనలు ఇచ్చి పూర్తి సహాయం అందించారు.

# గోకవరం మండలంలో 7 మందినూతన అంగన్వాడీ హెల్పర్స్ కు నియామక పత్రాలు, 74 కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్లు, యూనిఫాంల పంపిణీ





**కాకినాడ జిల్లా జగ్గంపేట, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కోరుకొండ ఐసిడిఎస్ సిడిపిఓ సంధ్యారాణి ఆధ్వర్యంలో జగ్గంపేట రావులమ్మ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో బుధవారం గోకవరం మండలంలోని 7 అంగన్వాడీ ఆయా పోస్టులకు నూతనంగా నియమితులైన అంగన్వాడి హెల్పర్స్ కు నియామక పత్రాలను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేశారు. ఈ కార్యక్రమంలోనే గోకవరం మండలంలోని 74 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్లు, అంగన్వాడీ వర్కర్లకు యూనిఫాంలను కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఇంధన పొదుపును లక్ష్యంగా చేసుకుని ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్లను అందజేస్తున్నామని తెలిపారు. చిన్నారులకు సురక్షితమైన వంట, సిబ్బందికి సౌలభ్యం కల్పించడమే దీని ఉద్దేశమని పేర్కొన్నారు. అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, కొత్త నియామకాలతో గోకవరం మండలంలో సేవల నాణ్యత మెరుగుపడుతుందని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో అడపా భరత్, కన్నబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, జనపరెడ్డి సుబ్బారావు (బాబు) కుంచే రాజా, దాసరి సీతారామకృష్ణ, బదిరెడ్డి బాబీ, గల్లా రాము, నాగం వెంకటపతి, ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణలో మహిళల పాత్ర కీలకం: ఖండవల్లి లక్ష్మి




**రాజమహేంద్రవరం, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** సమాజంలో మహిళల సాధికారత, మానవ హక్కుల పరిరక్షణ, సేవా కార్యక్రమాల నిర్వహణే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ఆంధ్రప్రదేశ్--తెలంగాణ రాష్ట్ర మహిళా చైర్‌పర్సన్ ఖండవల్లి లక్ష్మి అన్నారు. సోమవారం ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రజల్లో మానవ హక్కులపై అవగాహన పెంపొందించేందుకు సంస్థ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సంస్థ అధికారిక గుర్తింపు కార్డులు, లోగోతోనే ప్రతినిధులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని, పోలీసు శాఖతో పాటు పలు ప్రభుత్వ విభాగాల నుంచి కూడా సహకారం లభిస్తోందన్నారు. మహిళల భద్రత, వ్యక్తిత్వ వికాసం, చట్టాలపై అవగాహన, సామాజిక చైతన్యం కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అవసరమైన మహిళలు, నిరుపేద కుటుంబాలకు తన సొంత ఖర్చులతోనే సహాయం చేస్తూ, ఎలాంటి విరాళాలు లేదా డొనేషన్లపై ఆధారపడకుండా సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కె. సూర్యకుమారి, ఆర్వీ లక్ష్మి, వెంకట లక్ష్మి, సత్యవతి మాట్లాడుతూ, ఖండవల్లి లక్ష్మి నాయకత్వంలో సంస్థ మహిళా విభాగం ప్రజలకు మరింత చేరువవుతోందని తెలిపారు. మహిళల హక్కుల పరిరక్షణ, బాధితులకు అండగా నిలవడం, గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విస్తరించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ ఆంధ్రప్రదేశ్--తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా నూతనంగా నియమితులైన కె. సూర్యకుమారిని ఖండవల్లి లక్ష్మి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. కొత్త బాధ్యతల్లో ఆమె విజయవంతంగా పనిచేసి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. కె. సూర్యకుమారి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షురాలి బాధ్యతలు అప్పగించిన సంస్థ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మానవ హక్కుల పరిరక్షణ, మహిళా సంక్షేమం, సామాజిక సేవా కార్యక్రమాలను గ్రామీణ స్థాయి వరకు విస్తరించేందుకు అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంస్థ మహిళా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, సభ్యులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అద్దేపల్లి జాన్సన్ గారి పదవీ విరమణ మహోత్సవం





**దేవనకొండ జూలై 29 (అఖండ భూమి న్యూస్):** తెర్నేకల్ పాఠశాలలో సుదీర్ఘ కాలం సేవలందించిన ప్రముఖ ఉపాధ్యాయులు శ్రీ అద్దేపల్లి జాన్సన్ గారి పదవీ విరమణ సన్మాన మహోత్సవం అత్యంత వైభవంగా, ఘనంగా ముగిసింది. ఈ వేడుకకు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున విచ్చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. 35 ఏళ్ల సుదీర్ఘ విద్యాసేవ: శ్రీ అద్దేపల్లి జాన్సన్ గారు గత 35 సంవత్సరాలుగా విద్యాబోధన రంగంలో విశేష సేవలు అందించారు. క్రమశిక్షణ, నాణ్యమైన విద్యతో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారు. ఆయన బోధనా శైలి, విద్యార్థుల పట్ల చూపించే వాత్సల్యం ఎప్పటికీ మరచిపోలేమని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ల సంతోషకరమైన జీవితం గడపాలని విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు: ఈ కార్యక్రమంలో తెర్నేకల్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పలువురు ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

తెర్నేకల్ నుంచి: మధు, లతీఫ్, పరమాల సురేష్, వీరేష్, శిల్పి, చిట్టి, శివ, రామాంజినేయులు.

ఎర్రబాడు నుంచి: రాముడు, లక్ష్మన్న, రవి.

బైలుప్పల నుంచి: లక్ష్మినారాయణ, రామకృష్ణ, వెంకటేష్.

బన్నూరు నుంచి: సురేష్ నాయుడు, సూర నాగప్ప, శ్రీను, ఉరుకుందు, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం చివర్లో జాన్సన్ గారు మాట్లాడుతూ తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ, అభిమానం చూపిన గ్రామస్థులకు, విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గూడలి భీమేశ్వర స్వామి కొండపై వైభవంగా గురుపౌర్ణమి ఆకాశదీపోత్సవం





**నెల్లూరు జిల్లా, కోట మండలం, గూడలి, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు జిల్లా కోట మండలం గూడలి గ్రామంలోని శ్రీ పర్వతవర్ధిని సమేత భీమేశ్వర స్వామి దేవస్థానం (కొండపై ఆలయం)లో గురుపౌర్ణమి సందర్భంగా ఆకాశదీపోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతి పౌర్ణమి రోజున ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమంలో గూడలి గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు శివనామస్మరణతో ఆకాశదీపాలను వెలిగించి, దీప ప్రదక్షిణలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో మారుమోగింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా గ్రామస్తులు పౌర్ణమి ఆకాశదీపోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించడం ఎంతో శుభపరిణామమని అన్నారు. గతంలో ఈ క్షేత్రంలో ధనుర్మాసం సందర్భంగా గిరిప్రదక్షిణ కూడా నిర్వహించేవారని, తిరిగి ఆ సంప్రదాయాన్ని పునరుద్ధరించేందుకు సంకల్పించామని తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో త్వరలోనే గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గూడలి గ్రామ ప్రజలు, భక్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మీ ఇంటికి వచ్చే ఎమ్మెల్యేను నిలదీయండి

ఎన్నికల హామీలను తుంగలోకెక్కిన కూటమి ప్రభుత్వం. మాజీ ఎమ్మెల్యే కాసు



**మాచవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసి పరిపాలిస్తున్నారని మీ ఇంటికి వచ్చే ఎమ్మెల్యేను మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చి మా వద్దకు రండి అని నిలదీయాలని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. బుధవారం మాచవరం మండలంలో పర్యటనలో భాగంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు మహిళలకు ఒక్కొక్కరికి 1500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని అలాగే నిరుద్యోగ భృతి నెలకు 4000 రూపాయలు ఇస్తామని ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఇది మోసపూరిత ప్రభుత్వం అన్నారు. రైతులకు రైతు భరోసా ఇస్తామని ఒక సంవత్సరం ఎగ్గొట్టారని మరో సంవత్సరం నామమాత్రంగా అందజేశారని ఇలా మోసాలు చేసుకుంటూ పోతూ ప్రభుత్వాన్ని ఎన్నాళ్లు నడుపుతారన్నారు. గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు గుణజాల నియోజకవర్గంలో 70 వేలకు పైగా ఉచిత సిలిండర్లు ఇవ్వాల్సి ఉండగా ఇంతవరకు ఒక్క సిలిండర్ కూడా ఇవ్వలేదు అన్నారు. ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చలేక కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ప్రజలు ఈ ప్రభుత్వం మీకు ఇచ్చిన హామీలను అడిగి ఆ తర్వాతే ఓటు వేయాలని కాసు మహేష్ రెడ్డి సూచించారు త్వరలో ప్రతి ఇంటికి వైసిపి ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు అన్యాయాలపై ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (FTPCI) ప్రతినిధులతో సంస్థ జాతీయ కార్యకలాపాల అధికారిక లోగో, పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కందుల దుర్గేష్




**రాజమహేంద్రవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** రాజమహేంద్రవరంలోని మంత్రి కందుల దుర్గేష్ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఖీూజ×) ప్రతినిధులతో సమావేశమై, సంస్థ జాతీయ కార్యకలాపాలకు సంబంధించిన అధికారిక లోగో, పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో క్రియేటివ్ ఎకానమీని బలోపేతం చేసి, రాష్ట్రాన్ని వినోద రంగానికి సరికొత్త గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఒకప్పుడు తెలుగు, తమిళం, హిందీ అంటూ ప్రాంతీయ చిత్రాలుగా చూసిన భారతీయ సినిమా.. నేడు పాన్ ఇండియా చిత్రాలు, ఓటీటీ వేదికల విస్తరణతో భాషా, ప్రాంతీయ సరిహద్దులను చెరిపేస్తూ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఏకం చేస్తోంది. ఈ నేపథ్యంలో ‘వన్ ఇండియా -- వన్ సినిమా’ లక్ష్యంతో దేశంలోని సినీ, టెలివిజన్, వినోద రంగాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చేందుకు ఖీూజ× చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. థియేటర్, టెలివిజన్, ఓటీటీ రంగాలు సమాంతరంగా అభివృద్ధి చెందుతూ సినీ పరిశ్రమకు మరిన్ని అవకాశాలు కల్పించాలన్నదే మన కూటమి ప్రభుత్వ ఆకాంక్ష. రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీ అభివృద్ధికి, సినీ పరిశ్రమ విస్తరణకు, ఖీూజ× చేపట్టే నిర్మాణాత్మక కార్యక్రమాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందనీ పేర్కొన్నారు. అమరావతి, తిరుపతి సహా రాష్ట్రంలోని ప్రధాన కేంద్రాల్లో ఫిల్మ్, టెలివిజన్, థియేటర్ రంగాలకు సంబంధించిన కార్యకలాపాలు విస్తరించడం ద్వారా యువతకు కొత్త అవకాశాలు, కళాకారులు--సాంకేతిక నిపుణులకు మెరుగైన వేదికలు అందుబాటులోకి రావాలని దుర్గేష్ ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

# వైసీపీ నాయకుల మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కాసు





**మాచవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో వివిధ అనారోగ్య కారణాలతో మృతి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకుల కుటుంబ సభ్యులను బుధవారం గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి పరామర్శించారు రేగులగడ్డ గ్రామంలో కాటేపల్లి ఏసుదానం భార్య యేసుదానమ్మ కొత్తపాలెం గ్రామంలో సేవా చిన్న సామేలు మొర్జంపాడు గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు గెలుపు నరసింహారెడ్డి మాతృమూర్తి జిలుగు వరలక్ష్మి మృతి చెందారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు వైయస్సార్ పార్టీ తరఫున కుటుంబాలకు అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చాయి ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ మధు ప్రసాద్ జడ్పిటిసి శివ యాదవ్ ఎంపీటీసీ సిహెచ్ గురవయ్య మాజీ ఎంపీపీ దారం అంబులమ్మ లక్ష్మిరెడ్డి అలవాల స్వామి జక్కుల కొండలు మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మహమ్మద్ జానీ మాచవరం మాజీ సర్పంచ్ రాగిడి నరేష్ పిడుగురాళ్ల చింతా సుబ్బారెడ్డి కృష్ణారెడ్డి పుల్లారెడ్డి మాచవరం మండలంలోని పలు గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు హాజరయ్యారు

# జిల్లా స్థాయికి నోవి హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

కబడ్డీ, ఖోఖో విభాగాల్లో ప్రతిభ చాటిన శివకేశవ, మల్లికార్జున

విద్యార్థులను అభినందించిన హెడ్‌మాస్టర్, అధ్యాపకులు



**తుగ్గలి, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండలో మంగళవారం నిర్వహించిన అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీల్లో తుగ్గలి మండలంలోని నోవి హైస్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-17 విభాగంలో జరిగిన కబడ్డీ పోటీల్లో 9వ తరగతి విద్యార్థి శివకేశవ జిల్లా స్థాయికి అర్హత సాధించగా, ఖోఖో పోటీల్లో అదే తరగతికి చెందిన మల్లికార్జున కూడా తన ప్రతిభతో జిల్లా స్థాయికి ఎంపికయ్యాడు. ఈ విజయంతో పాఠశాలకు మంచి గుర్తింపు లభించిందని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మాస్టర్ తిప్పయ్య మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. జిల్లా స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఇమ్రాన్ భాష మాట్లాడుతూ, విద్యార్థులు క్రమశిక్షణతో సాధన చేయడం వల్లే ఈ విజయం సాధ్యమైందన్నారు. జిల్లా స్థాయిలోనూ మెరుగైన ప్రదర్శన కనబర్చేందుకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన శివకేశవ, మల్లికార్జునలను హెడ్‌మాస్టర్ తిప్పయ్య, ఫిజికల్ డైరెక్టర్ ఇమ్రాన్ భాషతో పాటు పాఠశాల అధ్యాపకులు అభినందించి, భవిష్యత్ పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యం, క్రీడా ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు వేగవంతం చేయాలి. ఏపీవో కోటిరెడ్డి



**మాచవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలని ఉపాధి హామీ ఏపీవో కోటిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వి బి జి రామ్ జి ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో కోటిరెడ్డి మాట్లాడుతూ ఏలినవో ప్రభావం వలన వర్షాలు తక్కువగా ఉంటాయని ప్రతి గ్రామంలో ఉపాధి పనులు చేయించాలని సూచించారు అలాగే రైతులకు పండ్ల తోటల పెంపకం ప్రతి గ్రామానికి ఐదు ఫామ్ పాంట్స్ నీటి కుంటలు తీయించాలన్నారు ఎక్కువగా నీటిని ఇంకింపజేసి భూగర్భ జలాలను పెరిగే విధంగా చూడాలన్నారు ఈ సమావేశంలో ఎన్సిసి సిబ్బంది మరియు అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

# ఏపీ పేపర్ మిల్ ఎన్నికల్లో జనసేన ఏఐటియుసి ఎఫ్ఐటియు యునైటెడ్ ఫ్రెంట్ విజయం

కార్మికులకు విప్లవ జేజేలు

మంచి అగ్రిమెంట్ చేస్తాం ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటిపాక మధు






**రాజమండ్రి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్ర పేపర్ మిల్ కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు జనసేన ఏఐటియుసి ఎఫ్ఐటియు యూనిటెడ్ ఫ్రంట్ సంఘానికి 258 ఓట్లు వచ్చి విజయం సాధించిందిని మధు జిఏ రామారావు, నాయుడు, శ్రీనువాస్ ఆకుల సన్యాసి రావు లు తెలిపారు ఈ ×చీుఖజ టతీశీబత్ కి 228 ఓట్లు , టి ఎన్ టి యు సి కి 220 ఓట్లు రావడం జరిగింది ఇక విజయం అనంతరం పెద్ద ఎత్తున తీన్మార్ బాణ సంచులు కలిపి కార్మికులు సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాటిపాక మధు మాట్లాడుతూ ఈ విజయం ప్రతి కార్మికులకు దక్కుతుందని కార్మికులందరికీ విప్లవ జేజేలు తెలియజేస్తున్నామని అన్నారు భవిష్యత్తులో మంచి అగ్రిమెంట్ చేస్తామని కార్మికులు న్యాయం చేస్తామని ఈ విజయంలో ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన జనసేన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ జనసేన కేడియం ట్రేడ్ యూనియన్ నాయకులు ఆకుల సన్యాసిరావు నాయుడు ఎఫ్ఐటియు మూర్తి శ్రీనివాస్ ఏఐటియుసి నాయకులు జి ఏ రామారావు కృష్ణ సత్యనారాయణ భద్ర రావు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

# గురువే దైవం... గురుపౌర్ణమి సందర్భంగా హార్మోనిస్ట్ వెంకటేష్‌కు ఘన సన్మానం

తుగ్గలిలో భక్తిశ్రద్ధల మధ్య గురుపూజా మహోత్సవం



**తుగ్గలి, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** గురుపౌర్ణమి సందర్భంగా తుగ్గలి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ హార్మోనిస్ట్ గురువు వెంకటేష్‌ను భజన బృందం సభ్యులు ఘనంగా సన్మానించారు. గురువుల పట్ల కృతజ్ఞతాభావాన్ని చాటుతూ శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా భజన బృందం సభ్యులు మాట్లాడుతూ, గురువు చూపే మార్గదర్శకత్వమే శిష్యుల విజయానికి పునాది అని అన్నారు. భజన సంప్రదాయాన్ని, ఆధ్యాత్మిక సంగీతాన్ని భావితరాలకు అందించడంలో హార్మోనిస్ట్ వెంకటేష్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. గురుపౌర్ణమి వేడుకల్లో భక్తిగీతాలు, భజనలు ఆలపించి గురువుకు ప్రత్యేకంగా గురుపూజ నిర్వహించారు. అనంతరం వెంకటేష్ ఆశీర్వాదాలు తీసుకుని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, ఎర్రిస్వామి ఆధ్వర్యంలోని భజన బృందం సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొని హార్మోనిస్ట్ వెంకటేష్‌ను ఘనంగా సన్మానించారు.

# శాకాంబరి గా దర్శనమిచ్చిన తిరుపతమ్మ



**మాచవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** దాచేపల్లి మండలంలోని మాదినపాడు గ్రామంలో వేంచేసిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారు బుధవారం రోజు న గురుపౌర్ణమి సందర్భంగా అమ్మవారు శాకాంబరి దేవి గా భక్తులకు దర్శనమిచ్చింది అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు ఆలయ పౌరోహితులు జానపాటి సీతారామశర్మ నిర్వహించారు. ముందుగా దత్తాత్రేయ స్వామి వారి వివిధ సుగంధ ద్రవ్యములతో అభిషేకం దత్తాత్రేయ వత్రం భక్తులు పీటలమీద కూర్చొని అచరించారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు దేవాలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ పతకమూరి రాము అందజేశారు. అమ్మవారిని వివిధ రకాల కూరగాయలతో పండ్లతో సుందరంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు

అఖండ భూమి

గురువారం 30-07-2026

## రత్నంపేటలో కూటమి ప్రభుత్వ పాలనపై ఇంటింటి ప్రచారం

మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి "తోట దొరబాబు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 29 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ప్రతి ఇంటా సంతోషాలు వెల్లువెత్తుతున్నాయని మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి తోటా దొరబాబు పేర్కొన్నారు. బుధవారం మండలంలో రత్నంపేట గ్రామంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు టిడిపి ప్రభుత్వ పాలనపై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అనంతరం దొరబాబు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం సమపాలల్లో ప్రజలకు అందిస్తూ సుపరిపాలన కూటమి ప్రభుత్వం కొనసాగిస్తున్నారని తెలిపారు. గడచిన ఐదేళ్లలో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలన్నింటిపై ప్రత్యేక దృష్టి సారించి కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఈ ఇంటింటా టిడిపి ప్రచార కార్యక్రమాన్ని టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. యూనిట్ ఇంచార్జ్ శంకర్, కో క్లస్టర్ పాడి వెంకటేష్, నల్గొండ యూనిట్ ఇంచార్జ్ లోత సింహాచలం, బూత్ కన్వీనర్ కారెం సత్య శ్రీ అల్లు బాలరాజు, పాంగి భీమరాజు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## వెచ్చ వెంకటరమణ పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన టిడిపి ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం జిల్లా!! పెద్ద దోర్నాల మండలం దోర్నాల గ్రామంలో అమ్మవారి శాల బజార్ నందు దోర్నాల పంచాయతీ మాజీ సర్పంచ్ వెచ్చా హర గోపాల్ తండ్రి గారు వెచ్చా వెంకట రమణ గారి పార్థీవ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు వెచ్చ హరి గోపాల్ ధైర్యపరచి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో దోర్నాల మండల కన్వీనర్ మాబు జడి లక్ష్మయ్య సుధాకర్ రెడ్డి జనసేన పార్టీ అధ్యక్షులు మురళి పార్టీ నాయకులు మరియు మండల కూటమి నాయకులు పాల్గొనడం జరిగింది

## కొయ్యూరులో ఘనంగా గురు పౌర్ణమి మహోత్సవం

అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న సీఐ సతీమణి వైదేహి



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణిమ మహోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కొయ్యూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి శ్రీనివాస్ రావు సతీమణి వైదేహి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె భక్తులకు స్వయంగా ప్రేమతో భోజనాలు వడ్డించి సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అన్నదానం మహాదానమనే భావనతో భక్తులకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రముఖులు పాల్గొని వైదేహి గారి సేవా భావాన్ని అభినందించారు. గురుపౌర్ణిమ సందర్భంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధల నడుమ విజయవంతంగా జరిగింది

## కూలెందుకు సిద్ధంగా కించవానిపాలెం ప్రాథమిక పాఠశాల

స్లాబ్ పెచ్చులూడటంతో నీళ్ళుకారుతున్న తరగతి గది.

బిక్కుబిక్కు మంటూ విద్యార్థుల చదువులు..!

ఆందోళనలో విద్యార్థులు, తల్లిదండ్రులు



**కొయ్యూరు, అల్లూరి జన్మ జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మూడు దశాబ్దాల క్రితం నిర్మించిన పాఠశాల నేడు పూర్తిగా శిథిలావాస్తకు చేరి ఎండకు, వానకు నిలయమైంది. దీంతో ఇక్కడ పాఠశాలలో చదివే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇక్కడ పాఠశాల భవనం ఎప్పుడు కూలిపోయి.. ఏ విధమైన ప్రమాధం ఏర్పాటు తుందో అని భయ భ్రాంతులు చెందుతున్నారు. ఈ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు మండలం కించవానిపాలెంలో 1998 కి ముందు ప్రాథమిక పాఠశాల నిర్మించారు. ఇక్కడ పాఠశాల గత పదేళ్ల క్రితమే శిధిలావాస్తకు చేరుకోగా అనాటి నుండి ఇది ఏడాదికి మరింత పెచ్చులుడిపోతూ స్లాబ్ ( పెచ్చులూడటంతో) పూర్తిగా కారిపోతున్న పరిస్థితి. అయితే ఈ శిధిల పాఠశాలను కనీసం మరమ్మతులైన చేపటాలంటూ అధికార్లుకు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదని ఆ గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం ఈ పాఠశాల స్లాబ్ మరింత విరిగిపడిపోతున్న పరిస్థితులు ఎదురై ఉన్నాయని ఏ క్షణానైనా కూలి పిల్లలపై పడే అవకాశం ఉన్న దృష్ట్యా పెను ప్రమాదం చోటు చేసుకోక ముందే మండల అధికార్లు స్పందకపోతే భవిష్యత్ పరిణామాలకు బాధ్యత వహించాలని ఆ కించవానిపాలెం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేసారు. అలాగే పాఠశాలలో ఉన్న టాయిలెట్లు తయారు స్థితిలో ఉన్నాయని పిల్లల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి టాయిలెట్లను బాగు చేయించాలని వారు కోరుతున్నారు.

## మాచవరం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా గురు (వ్యాస)పౌర్ణమి వేడుకల





**మాచవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మాచవరం చిట్టిప్రోలు అన్నపూర్ణమ్మ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో గురు వ్యాసపూర్ణమి సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై వ్యాస మహర్షికి వాసవి అమ్మవారికి వివిధ దేవతామూర్తులకు ప్రత్యేక పూలతో అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు కళ్యాణ మండపం అధ్యక్షులు చిట్టి ప్రోలు నరసింహారావు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని గురు పౌర్ణమి రోజు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ పెద్దలు యూత్ కుర్రవాళ్ళు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు

## గిరిజనుల సీలింగ్ భూముల ఆక్రమణలను అడ్డుకోవాలి: రైతు సంఘం డిమాండ్

-40 ఏళ్ల క్రితం ప్రభుత్వం కేటాయించిన భూములను ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపణ

-సర్వే నిర్వహించి బాధిత గిరిజన రైతులకు న్యాయం చేయాలి- సాపిరెడ్డి



**గొలుగొండ జూలై 29 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలంలోని పాతమల్లంపేట పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో సుమారు 40 ఏళ్ల క్రితం ప్రభుత్వం గిరిజనులకు కేటాయించిన సీలింగ్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద విలేకరులతో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సాపిరెడ్డి నారాయణమూర్తి మాట్లాడారు. కెల్లా రాజలమ్మ, తూబె నూకరాజు, అడ్డూరి నూకరాజు, వాడపల్లి కర్రన్నలకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిన 3 ఎకరాల 25 సెంట్ల భూమినీ కొందరు అక్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొంతకాలం సాగు చేయలేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు భూములు తమవేనంటూ దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఈ ఆక్రమణల వెనుక అధికార (కూటమి) పార్టీకి చెందిన కొందరు నేతల హస్తం ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, రెవెన్యూ, పోలీసు అధికారులు తక్షణమే స్పందించి భూములపై సర్వే నిర్వహించి బాధిత గిరిజన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బుంగ గంగరాజు మరియు గిరిజన రైతులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం హైవేలో రోడ్డు ప్రమాదం





**రేపల్లె, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు ఉదయం మూడు గంటలకి రేపల్లె నియోజకవర్గానికి చెందిన 12 మంది వాడపల్లి నుంచి వెంకటేశ్వర స్వామి వారి ఆలయం సందర్శించేందుకు బయలుదేరగా మార్గం మధ్యలో మచిలీపట్నం హైవేలో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 11 మంది గాయపడ్డారు, ఒకరు దురదృష్టవశాత్తు మృతిచెందారు. బాధితులను వెంటనే స్థానికులు సహాయంగా చికిత్స కోసం మంచిపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులతో సహా పోలీసు అధికారుల విచారపర్యవేక్షణలో ట్రీట్‌మెంట్ జరుగుతోంది. ఈ ఘటనపై మంత్రి అనగాని సత్యప్రసాద్ గారి సోదరుడు అనగాని శివప్రసాద్ అయితే వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. వారు బాధితుల కుటుంబాలకు మద్దతుగా ఉంటామని తెలియజేస్తూ "అధైర్యం పడొద్దు --- అన్ని విధాలా ప్రభుత్వం మరియు స్థానిక బాధ్యతాయుత సంస్థలు మీకు శ్రద్ధతో సహాయం చేస్తాయ్" అంటూ హృదయపూర్వకంగా తెలియజేశారు . ఈ సందర్భంగా శివప్రసాద్, వైద్యులు మరియు పోలీసు అధికారులతో సమావేశమై బాధితుల తిరిగి సంపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన సమన్వయం జరుపుకునేలా చర్యలు తీసుకోవటం జరిగింది. ప్రస్తుత పరిస్థితి గాయపడ్డ వారిలో చాలామంది స్థిరమైన పరిస్థితిలో ఉంటున్నట్లు వైద్యులు తెలిపుతున్నారు; ప్రస్తుతానికి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి సమీప కుటుంబ సభ్యులు సూచించబడతారు. పోలీసులు సంఘటనపై విచారణ ప్రారంభించారు; ప్రమాదానికి కారణమయ్యే పరిస్థితులను పరిశీలిస్తున్నారు.

## 30న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**నాతవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 30వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఎంఎస్.శ్రీనివాస్ తెలిపారు. భోగాపురంలో నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంను ఆగస్టు 1న ప్రధాని ప్రారంభించనున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ నెల 30న పెన్షన్ల పంపిణీని చేపడుతున్నట్లు చెప్పారు. మండల వ్యాప్తంగా మొత్తం 10,820 మంది లబ్ధిదారులకు రూ.4,57,54,000 పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉదయం 6 గంటల నుంచే ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు అందజేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

## మన్యపురట్ల గ్రామంలో స్వచ్ఛపధం కార్యక్రమం



**నాతవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం మన్యపురట్ల గ్రామంలో బుధవారం స్వచ్ఛ పదం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. కాలువల్లో పూడికను తొలగించి బ్లీచింగ్ చల్లారు. అనంతరం ఎంపిడిఓ ఎంఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతీ బుధవారం స్వచ్ఛపధం కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రజలు దీనికి సహకరిచాలని చెప్పారు. అలాగే తడి చెత్త పొడి చెత్త వేరు చేసి క్లాప్ మిత్రలకు ఇవ్వాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎంఎస్.శ్రీనివాస్, డిప్యూటీ ఎంపిడిఓ కె.మూర్తిబాబు, పంచాయతీ కార్యదర్శి వి. బాపూజీ,మాజీ సర్పంచ్ వనిమిన సూర్యారావు, నీటి సంఘం ఛైర్మన్ అప్పన దివాణం, వీసం నూకరాజు,. పంచాయతీ కార్యదర్శిలు వాసం శ్రీనివాసరావు,ఎం.లోవరాజు,బి చంద్రశేఖర్ మరియు పారిశుద్య కార్మికులు పాల్గన్నారు.

## శాస్త్రోక్తంగా గురుపౌర్ణమి వేడుకలు...!

రౌతుపాలెం లో సాయి నాధుని ఆలయంలో ప్రత్యేక పూజలు



**ప్రత్తిపాడు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ప్రత్తిపాడు , ప్రత్తిపాడు మండలం రౌతుపాలెం గ్రామంలో గురు పౌర్ణమి వేడుకలను అత్యంత శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం వివిధ ప్రాంతాలలో వేంచేసి వున్న సాయి నాధుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలకు పలు పార్టీల ప్రముఖులుఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సాయినాధుని దర్శించుకుని అందరికీ గురు పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి ఏడాది ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆలయకమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మిడి వెంకట్రావు, గౌతు స్వామి, గణేశుల లక్ష్మణరావు, జల్లిగంపల ప్రభాకరరావు, ఏపూరి శ్రీనివాసరావు, దలే చిట్టిబాబు సుంకర వీరబాబు, సుంకర భవాని,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థినులకు సైబర్ భద్రత,డిజిటల్ అక్షరాస్యత,బాలల హక్కులపై అవగాహన

టీనేజ్ గర్భధారణ,బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక కార్యక్రమం

సీడీపీవో పద్మావతి,జె అన్నవరం పీహెచ్‌సీ వైద్యులు జయరాం,నాగలక్ష్మి ఆధ్వర్యంలో కార్యక్రమం

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,పెంటకోట మోహన్




**ఏలేశ్వరం, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** టీనేజ్ గర్భధారణ,బాల్య వివాహాల నివారణ,సైబర్ భద్రత,డిజిటల్ అక్షరాస్యతపై ఐసీడీఎస్ సీడీపీవో పద్మావతి మరియు జె అన్నవరం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ జయరాం,డాక్టర్ నాగలక్ష్మి,స్కిల్ డెవలప్మెంట్ హబ్ ఇన్‌చార్జి సత్యవతి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ శారద అధ్యక్షతన ఏపీ సోషల్ వెల్ఫేర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ గొల్లపెల్లి బుజ్జి,లింగంపర్తి సొసైటీ చైర్మన్ పెంటకోట మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తత,డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని సురక్షితంగా వినియోగించే విధానం,బాలల రక్షణ చట్టాలు,పోక్సో చట్టం,టీనేజ్ గర్భధారణ వల్ల కలిగే సమస్యలు,బాల్య వివాహాల దుష్పరిణామాలపై వివరించారు.అలాగే విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని విద్య ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని,వృత్తి మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ డిజిటల్ భద్రతపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు.పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శారద ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ విస్తరణ అధికారి సూర్యకుమారి,అంగన్‌వాడీ కార్యకర్తలు,అంబేత్కర్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపులో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

## గురుపౌర్ణమి సందర్భంగా చినశంకర్లపూడి సాయిబాబా ఆలయంలో అన్నసంతర్పణ



**ప్రత్తిపాడు, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చినశంకర్లపూడి గ్రామంలోని సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని అన్నసంతర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.చినశంకర్లపూడి గ్రామ కాపురస్తులు బుర్రా చక్రవర్తి ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ఈ అన్నసంతర్పణ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మిరియాల శ్రీను పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా సాయిబాబా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,భక్తులు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురుపౌర్ణమి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని పలువురు పేర్కొన్నారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులు అప్రమత్తంగా ఉండాలి- ఏవో జోకా అమృత

టి రాయవరంలో 'పొలం పిలుస్తుంది'

కార్యక్రమం..పంటల సాగుపై అవగాహన

పంటల బీమాతో రైతులకు భరోసా..ఆగస్టు 15లోపు వరి

బీమా చేసుకోవాలని సూచన

బీమా చేసుకుంటే ప్రకృతి వైపరీత్యాల నష్టానికి రక్షణ

జీవన ఎరువుల వినియోగంతో భూసారం పెంపు..

నాణ్యమైన దిగుబడులు సాధించాలి





**ప్రత్తిపాడు, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ప్రత్తిపాడు మండలం టి రాయవరం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి జోకా అమృత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరి,పత్తి పంటల సాగు మెలకువలు,జీవన ఎరువుల వినియోగం,ఈ-పంట నమోదు,రైతు ఈకేవైసీ,వాతావరణ మార్పుల ప్రభావం,ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై రైతులకు వివరించారు.ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితులు,సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి పంటకు ఎకరానికి రూ.760 ప్రీమియం చెల్లించి ఆగస్టు 15లోపు బీమా చేయించుకోవాలని కోరారు.పత్తి పంటకు ఎకరానికి రూ.2000 చొప్పున ఆగస్టు 30లోపు బీమా చేయించుకోవాలని సూచించారు.పంటలలో రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి జీవన ఎరువుల వినియోగాన్ని పెంచాలని అధికారులు సూచించారు.అజోస్పిరిల్లం,పీఎస్‌బీ,కేఆర్‌బీ వంటి జీవన ఎరువులను పశువుల ఎరువుతో కలిపి సూచించిన మోతాదులో వినియోగించడం ద్వారా నత్రజని,భాస్వరం,పొటాషియం వంటి పోషకాలు పంటలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.జీవన ఎరువులను రసాయన ఎరువులు,పురుగుమందులతో కలిపి వినియోగించరాదని,జీవన ఎరువులు వేసిన అనంతరం వారం రోజుల వరకు రసాయన ఎరువులు,పురుగుమందులు వాడకూడదని రైతులకు అవగాహన కల్పించారు.భూమి సారాన్ని పెంచడంతో పాటు ఆరోగ్యకరమైన నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు జీవన ఎరువుల వినియోగం ఎంతో ఉపయోగకరమని వివరించారు.రైతులకు అవసరమైన యూరియా పంపిణీని ఫ్రేమ్ వర్క్ ఫ్రమ్ ఫర్టిలైజర్ యాప్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు జోకా అమృత తెలిపారు.ఎరువులు అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాలను సంప్రదించి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,రైతులు,వ్యవసాయ శాఖ సిబ్బంది మణి తదితరులు పాల్గొన్నారు.

## వేలంకలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గండే కాశీ విశ్వనాధ్

డోర్ టు డోర్ తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే నెహ్రూ

రెండేళ్లలో వేలంక గ్రామానికి కూటమి ప్రభుత్వం ద్వారా రూ.9.16 కోట్ల సంక్షేమం

చిల్లంగి-పెద్దనాపల్లి-వేలంక రహదారి అభివృద్ధికి రూ.2.14 కోట్లు మంజూరు

పాఠశాలలు పరిశీలించిన ఎమ్మెల్యే.. మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆదేశాలు

రచ్చబండలో ప్రజల సమస్యల స్వీకరణ.. పరిష్కారానికి హామీ







**కిర్లంపూడి, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సంక్షేమం,అభివృద్ధి,ప్రజల విశ్వాసమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.కిర్లంపూడి మండలం వేలంక గ్రామంలో బుధవారం నిర్వహించిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.కిర్లంపూడి మండల తెలుగు యువత అధ్యక్షుడు గండే కాశీ విశ్వనాధ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గ్రామంలో ఇంటింటికీ పర్యటించారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలోని ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాలలను పరిశీలించిన ఎమ్మెల్యే విద్యార్థులకు అందుతున్న వసతులు,అవసరాలపై ఆరా తీశారు.మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని,ప్రస్తుతం ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం వినియోగిస్తున్నామని పేర్కొన్నారు.చిల్లంగి నుంచి పెద్దనాపల్లి మీదుగా వేలంక వరకు 3.25 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.2 కోట్ల 14 లక్షల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.మొదటి టెండర్‌కు స్పందన రాకపోవడంతో రెండోసారి టెండర్లు పిలిచామని,త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.రెండేళ్లలో వేలంక గ్రామానికి కూటమి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.9 కోట్ల 16 లక్షల 63 వేల 500 రూపాయల ప్రయోజనం అందించినట్లు ఎమ్మెల్యే వివరించారు.ప్రజల సంక్షేమం,గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కన్నబాబు,కిర్లంపూడి ఎంపీపీ తోట రవి,వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ,నియోజవర్గ అభివృద్ధి కమిటీ మెంబర్లు భూపాలపట్నం ప్రసాద్,చదరం చంటిబాబు,నాయకులు జనపురెడ్డి సుబ్బారావు,కుర్ల చినబాబు,గుడాల రాంబాబు,కంచుమర్తి రాఘవ,గండే చల్లారావు,గండే పెదరాజు,గండే రాయుడు,బేతాళ వీరబాబు,బేతాళ మహేష్,ఎరికిరెడ్డి బాబ్జి,స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తెలుగుదేశం
# ప్రజలతో మమేకమైన గూడూరి ఎరిక్షన్ బాబు



**మార్కాపురం జిల్లా పెద్ద దోర్నాల జూలై 29 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండలంలోని బోడె నాయక్ తండా లో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని, పార్టీ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజలకు వివరించి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు తండాలో ఉన్న రాములవారి దేవాలయం లో తండా సంక్షేమం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన గ్రామ సమావేశంలో గత రెండేళ్లుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో యర్రగొండపాలెం నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలు, తల్లికివందనం, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ, దీపం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో లిదోర్నాల మండల టీడీపీ అధ్యక్షులు షేక్. మహబూబ్ సాహెబ్ లి, మండల కూటమి నాయకులు, బోడె నాయక్ తండా పంచాయతీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ముక్కొల్లులో సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు శిక్షణ

--ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంటల బీమాలో చేరాలని సూచించిన వ్యవసాయ అధికారులు



**కిర్లంపూడి,(అఖండభూమి న్యూస్ జులై 29):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామంలో ఆత్మ బ్లాక్ పెద్దాపురం వారి సౌజన్యంతో ఏవో నాగం సుధామాధురి ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయం,సాగు విధానాలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ శర్మ పాల్గొని ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో వరి సాగులో నీటి యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు.తక్కువ కాలపరిమితి గల వరి రకాలను సాగు చేయాలని,కాంప్లెక్స్ ఎరువులను ఆఖరి దమ్ములో మాత్రమే వేయాలని సూచించారు.వరి పంటలో కలుపు నివారణ,పురుగులు తెగుళ్ల నియంత్రణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దాపురం మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం ఉన్నందున రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పంటల బీమా పథకం)లో చేరాలని సూచించారు. కాకినాడ జిల్లాలో వరి, పత్తి పంటలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.వరి పంటకు రూ.760,పత్తి పంటకు రూ.2,000 ప్రీమియంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి సంజీవ్ మాట్లాడుతూ మెరక పొలాల్లో ఆరుతడి పంటలైన అపరాలు, మొక్కజొన్న సాగు చేయాలని రైతులకు సూచించారు.వ్యవసాయ అధికారిణి సుధా మాదిరి మాట్లాడుతూ ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ విధానాన్ని వివరించారు.రైతులకు అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎన్ సీతారామమూర్తి,ఆకుల సురేష్,వీఏఏ దుర్గాదేవి,జడ్‌బీఎన్ఎఫ్ సిబ్బంది శేషుబాబు,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# గురు పౌర్ణమి సందర్భంగా సాయినాథుని దర్శించుకున్న ప్రత్తిపాడు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఉమ్మిడి వెంకటరావు



**ప్రతిపాడు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** రౌతుపాలెం గ్రామంలో గురు పౌర్ణమి సందర్భంగా సిగిరెడ్డి రమేష్ అధ్యక్షతన జరిగే ఈ గురు పౌర్ణమి వేడుకల్లో ప్రతిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు పాల్గొని, బాబా ని దర్శించుకుని ఈ గ్రామానికి అష్టైశ్వర్య భోగభాగ్యాలు ఇవ్వాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు అన్నవరం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ దలే చిట్టిబాబు , తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పంది నవీన్ , ప్రత్తిపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామకుర్తి సూర్యనారాయణ, దొంతంశెట్టి చంద్రశేఖర్ , గూనాపూ శ్రీనివాసరావు, పెద్దిరెడ్డి వీరబాబు,మరియు గ్రామ పెద్దలు నేదుల జోగేశ్వరరావు మరియు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# గుండెపోటు వచ్చిన వ్యక్తిని సిపిఆర్ తో కాపాడిన కోటనందూరు ఎస్సై రామకృష్ణ

తలుపులమ్మ లోవ దేవస్థానంలో సంఘటన

ఎస్సైను అభినందించిన భక్తులు



**తుని జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా తుని మండలం తలుపులమ్మ అమ్మవారి ఆషాఢమాస ఉత్సవాల్లో ఆపశృతి... అమ్మవారి దర్శనానికి వొచ్చి ఒక్కసారిగా కుప్పకూలిన భక్తుడు. విధుల్లో వున్న కోటనందూరు ఎస్ఐ రామకృష్ణ వెంటనే సీపీఆర్ చేసి భక్తుడి ప్రాణాలు కాపాడిన సంఘటన. సీపీఆర్‌తో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డ భక్తుడును హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు. క్లిష్ట సమయంలో మానవత్వం చాటిన ఎస్ఐ రామకృష్ణ సేవలను అభినందించిన భక్తులు. పోలీసు అప్రమత్తతతో తప్పిన పెను విషాదం. ఎస్ఐ సమయస్ఫూర్తిపై ప్రశంసల వెల్లువ.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి-సీఐ వైఆర్‌కే శ్రీనివాస్

విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన..మహిళలు,చిన్నారుల భద్రతే లక్ష్యం

--డ్రగ్స్,లవ్ ట్రాప్స్,ర్యాగింగ్‌పై పెద్దాపురం పోలీసుల హెచ్చరిక



**పెద్దాపురం, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించి,మహిళలు,చిన్నారుల భద్రతపై బాధ్యతాయుత దృక్పథం పెంపొందించే లక్ష్యంతో పెద్దాపురం పోలీసులు మహారాణి కళాశాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పెద్దాపురం సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు.మహిళల భద్రత,శక్తి యాప్ వినియోగం,సైబర్ నేరాలు,ఆన్‌లైన్ మోసాలు,డ్రగ్స్‌కు దూరంగా ఉండాల్సిన అవసరం,ఈగల్ క్లబ్,లవ్ ట్రాప్స్,యాంటీ ర్యాగింగ్,సామాజిక బాధ్యతలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.మహిళలపై నేరాల నివారణ,మహిళా రక్షణ చట్టాలు,బాల్య వివాహాల దుష్పరిణామాలు,గుడ్ టచ్, బ్యాడ్ టచ్,పోక్సో చట్టం,సైబర్ మోసాల నుంచి రక్షణ, రోడ్డు భద్రతా నియమాలు,శక్తి యాప్ వినియోగంపై విద్యార్థులకు వివరించారు.కాలేజీకి వచ్చేటప్పుడు, వెళ్లేటప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 100,112,శక్తి యాప్ లేదా సీఐ మొబైల్ నంబర్ 9440904844కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.ఇంటి దొంగతనాలు,బ్యాగ్ లిఫ్టింగ్,ద్విచక్ర వాహనాల చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించి, ఆ విషయాలను తల్లిదండ్రులు,పరిసర ప్రజలకు కూడా తెలియజేయాలని కోరారు.కాలేజీ ప్రాంగణంలో ద్విచక్ర వాహనాలతో తిరగరాదని,బస్ షెల్టర్ వద్ద అనవసరంగా గుంపులుగా చేరి కాలక్షేపం చేయరాదని సూచించారు.మహిళలు,చిన్నారుల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, సురక్షిత సమాజ నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మహారాణి కళాశాల ప్రిన్సిపాల్ ఎ సత్యనారాయణమూర్తి, అధ్యాపకులు ఎం వి ఎల్ భానుమూర్తి,జి జ్యోతిమయి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముద్రగడకు నివాళులర్పించిన వైసీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత



**కిర్లంపూడి, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత స్వర్గీయ ముద్రగడ పద్మనాభం చిత్రపటానికి కాకినాడ జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత,వర్ధినీడి శ్రీనివాసరావు నివాళులర్పించారు.అనంతరం ముద్రగడ తనయులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి ముద్రగడ గిరిబాబు,ముద్రగడ బాలును పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముద్రగడ అభిమానులు మండపాక చలపతి, బందిల తిరుపతిరావు తదితరులు ముద్రగడకు నివాళులర్పించారు.

# అభివృద్ధి బాటలో తిరుమాలి..ఒకే రోజు పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సత్యప్రభ శ్రీకారం

'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే

రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

రూ.1.30 లక్షలతో హ్యాండ్ పంపు ప్రారంభం





**ఏలేశ్వరం, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీతో కలిసి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పాల్గొన్నారు.ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు.తిరుమాలి గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధుల ద్వారా సుమారు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా శంకుస్థాపన చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.గ్రామ ప్రజల విద్యుత్ సమస్యలకు పరిష్కారంగా ఏర్పాటు చేసిన 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.తిరుమాలి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర" కిట్లను ఎమ్మెల్యే సత్యప్రభ అందజేశారు.విద్యార్థులకు నూతన బ్యాగులు,షూస్,బెల్ట్స్,యూనిఫాంలను పంపిణీ చేశారు.విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.గ్రామంలో మండల ప్రజా పరిషత్ నిధుల ద్వారా రూ.1.30 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన హ్యాండ్ పంపును ఎమ్మెల్యే ప్రారంభించారు.గ్రామ ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపడేలా చర్యలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాతో పాటు ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,మండలం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు,ఏలేశ్వరం సొసైటీ అధ్యక్షులు సూతి బూరయ్య,జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు పసల సూరిబాబు,యువ నాయకులు సూతి వీర ప్రభాకర్ (బాబులు),చందువోలు రాజా,మాగాపు వీరబాబు,లింగంపర్తి సొసైటీ అధ్యక్షులు పెంటకోట మోహన్,జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బస్వా మహాలక్ష్మి ప్రసాద్,నూకతాటి ఈశ్వరుడు,పలివెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# జగన్ మావిగన్ ట్రాక్‌లోకి చంద్రబాబు వచ్చేసారు

త్వరలో మచిలీపటాన్ని కూడా కలుపుతారు..

డిఎస్సీ అవకతవలపై సిబిఐ విచారణ జరిపించాలి..

క్రెడిట్ చోరీకి ఆద్యుడు చంద్రబాబు

నాతో బహిరంగ చర్చకు లోకేష్ సిద్ధమా..?

అక్రమ కేసులపై ప్రజా కోర్టులోనే తేల్చుకుంటాం..

నారా లోకేష్‌తో వెంటనే రాజీనామా చేయించాలి..

మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ డిమాండ్

ఆగస్టు 1న మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ



**రాజమహేంద్రవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాగ్రత్తగా మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన మావిగన్ ట్రాక్ లోకి వచ్చేసారని రాజమహేంద్రవరం మాజీ, వైసిపి జాతీయ అధికార ప్రతినిధి, సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మార్గాని భరత్ రామ్ అన్నారు. అమరావతి రాజధాని అంటే కేవలం 29 గ్రామాలే కాదని, విజయవాడ, గుంటూరు కలిపే రాజధాని అని అధికారుల సమీక్షలో చంద్రబాబు పేర్కొనడం శుభపరిణామమని వ్యాఖ్యానించారు. త్వరలోనే మచిలీపట్నం పోర్టు ప్రాముఖ్యతను కూడా గుర్తించి దాన్ని కూడా అమరావతి రాజధానిలో కలపడం ఖాయమని జోస్యం చెప్పారు. స్థానిక వివెల్ పురం మార్గాని ఎస్టేట్స్‌లో ఉన్న వైసిపి సిటీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మార్గాని భరత్ మాట్లాడుతూ తప్పులు అందరూ చేస్తారని, అయితే ఆ తప్పును సరిదిద్దుకుంటూ ఇప్పుడు చంద్రబాబు పరివర్తన చెందారని అన్నారు. 2014-2019 వరకు చంద్రబాబు సిఎంగా ఉన్నారని, ఇప్పుడు రెండేళ్లుగా ఆయనే ముఖ్యమంత్రిగా ఉన్నారని అయితే ఇంతవరకు కేపిటల్‌కు ఎంత నిధులు తెచ్చారు, ఎంత ఖర్చు పెట్టారో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేసారు. మొత్తానికి ప్రజల మనోభీష్టాన్ని చంద్రబాబు ఒప్పుకున్నారని దాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఏ సబ్జెక్ట్ అయినా చంద్రబాబు ఎత్తుకుంటేనే గాని జ్ఞానోదయం కలగడం లేదన్నారు. నారా లోకేష్ పెద్ద బాజాలు కొడుతున్నారని, 6 వేల కోట్ల విలువైన 10 గిగావాట్ల డేటా పవర్ సెంటర్ నెల్లూరుకు తెచ్చారని ప్రచారం చేసుకున్నారని ఇప్పుడు ఆ ప్లాంట్ ఒరిస్సాకు వెళ్లిపోతుందని ప్రచారం సాగుతోందని, దానిపై నిజమెంతో కూటమి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని డిమాండ్ చేసారు. జగన్ చేపట్టిన ప్రాజెక్టులను క్రెడిట్ చోరీ చేయడమే పనిగా పెట్టుకుని ఎద్దేవా చేసారు. విశాఖ పట్నం గుగూల్ సెంటర్‌తో పాటు వచ్చిన ప్రాజెక్టులన్నీ జగన్ హాయంలోనివేనని అన్నారు. క్రెడిట్ చోరీ చేయడంతో ఆద్యుడు చంద్రబాబు, నారా లోకేష్ అని విమర్శించారు. దేశవ్యాప్తంగా జెన్ జీ విప్లవం విస్తరిస్తోందని, విద్యార్థుల ఉద్యమానికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖా మంత్రితో రాజీనామా చేయించిందని ఇక్కడ కూడా డిఎస్సీలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీపై విద్యాశాఖా మంత్రి లోకేష్‌తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేసారు. నీట్, డిఎస్సీ పేపర్ లీక్, అవకతవకలపై విద్యార్థులు, యువతతో కలిసి వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆందోళన చేస్తే ప్రజా ఉద్యమాన్ని అణిచి వేయడానికి తనపై 10 సెక్షన్లు (మూడు నాన్ బెయిలబుల్)తో కలిసి వారంట్ జారీచేసారని ఆరోపించారు. పోలీసుల్ని అడ్డుకున్నట్టు, దాడి చేసినట్టుగా తప్పుడు సెక్షన్లు పెట్టారని, లైవ్‌తో సహా వీడియోలన్నీ ఉన్నాయని పోలీసులే తనపై దాడి చేసి మళ్లీ తప్పుడు కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేసారు. తనను ఎప్పుడు అరెస్టు చేస్తారా అని ఎదురు చూస్తున్నానని, ఇటువంటి అక్రమ కేసులపై ప్రజాకోర్టులోనే తేల్చుకుంటామని స్పష్టం చేసారు. జగన్‌కు లోకేష్ బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారని, మాజీ ముఖ్యమంత్రి అయిన జగన్‌తో కాదని ఒక సారి ఎంపీగా పనిచేసిన తనతో బహిరంగ చర్చకు రావడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. ప్లేసు, టైమ్ చెబితే అన్ని ఆధారాలతో డిఎస్సీ పేపర్‌లీక్, సహా జరిగిన అవకతవకలన్నీ గన్ షాట్‌గా నిరూపించడానికి సిద్ధమని తెలిపారు. నా తరువాత లోకేష్ ఎమ్మెల్యే అయ్యారని, తాను ఏడు నియోజకవర్గాలకు ఎంపీగా, 5 పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలకు మెంబర్‌గా పనిచేసానని తెలిపారు. విద్యాశాఖలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేసిన నవీన్ అనే వ్యక్తి డిఎస్సీ పేపర్ అప్‌లోడ్ చేసారని, అసలు అతడిని పరీక్ష ఎలా రాయనిచ్చారని ప్రశ్నించారు. ఫస్ట్ ర్యాంక్ వచ్చిన అతడికి ఈ లీకేజీతో సంబంధం ఉంది కాబట్టే ఉద్యోగం ఇవ్వలేదనే విషయం అందరికీ తెలుసునని వ్యాఖ్యానించారు. స్పోర్ట్స్ కోటా పేరుతో 15 నుంచి 20 లక్షలకు డిఎస్సీ ఉద్యోగాలు అమ్ముకున్నారని, నిజమైన క్రీడాకారులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారంతా జగన్ వద్దకు వచ్చి మొరపెట్టుకున్నారని వివరించారు. ఎపిలో జరిగిన డిఎస్సీ లీకేజీ, అవకతవకలపై సిబిఐ లేదా, సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించడానికి సిద్ధమా అని ప్రశ్నించారు.



1న జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ..

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో తాను యువతకు ఉద్యోగాలు కల్పించడానికి కృషిచేస్తున్నారని, ఆయన లక్షా 20 వేల ఉద్యోగాలు కల్పించారని, తాను కనీసం 10 వేల ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్టు మార్గాని భరత్ రామ్ చెప్పారు. రాజమహేంద్రవరం మంజీరా కన్వెన్షన్ సెంటర్‌లో ఆగస్టు 1వ తేదీ శనివారం జరిగే మెగా జాబ్ మేళా పోస్టర్‌ను ఆయన మార్గాని ఎస్టేట్స్‌లో ఆవిష్కరించారు. ఇప్పుడు మూడవ సారి జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషిచేస్తామన్నారు. ఇప్పుడు జరిగే జాబ్ మేళాలో ఐటి/నాన్ ఐటి, ఫైనాన్స్, ఫార్మా, నర్సింగ్, హాస్పటల్స్, మేనేజ్‌మెంట్, బ్యాంకింగ్, ఈ-కామర్స్, రిటైల్, ప్రొడక్షన్, టెక్నికల్, నాన్ టెక్నికల్ రంగాలకు చెందిన 70 కంపెనీలు 2 వేల ఉద్యోగాలు కల్పించడానికి వస్తున్నారని భరత్ తెలిపారు. అర్హులైన వారికి స్పాట్‌లోనే లెటర్ అందచేస్తారని, ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో పాటు జాబ్ మేళా హెల్ప్ డెస్క్ వద్ద కూడా రిజిస్టర్ చేసుకునేందుకు అవకాశం కల్పించామన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు మార్గాని నాగేశ్వరరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మీ, మార్గాని సురేష్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరె చిన్ని, యస్.సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్, సిటీ అధ్యక్షుడు బిల్డర్ చిన్నా, బి సి విభాగం సిటీ అధ్యక్షులు పీత రామకృష్ణ, ప్రచార విభాగం రాష్ట్ర కార్యదర్శి వట్టికుటి కృష్ణవేణి, నగర మున్సిపల్ విభాగం అధ్యక్షులు మజ్జి అప్పారావు, సిటీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు దాది గౌరీ శంకర్, మార్తి నాగేశ్వరరావు, నంద కిషోర్, సంతోష్, అనంత లక్ష్మీ, అనురాధ తదితరులు పాల్గొన్నారు..

# మాచర్ల బస్సు లా దూకుడుకు స్పీడ్ బ్రేకర్లు వేయండి



**మాచవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మాచర్ల నుండి గుంటూరు వెళ్ళే ఆర్టీసీ బస్సులు దూకుడుగా వ్యవహరిస్తున్నాయని పట్టణ శివారులోనూ పట్టణంలోనూ అధిక వేగంతో వెళుతూ ఒకదాన్ని ఒకటి ఓవర్టేక్ చేసుకుంటూ ద్విచక్ర వాహనదారులను ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాయని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. అతివేగంతో ఇటీవల పిడుగురాళ్ల బ్రిడ్జిపై కూడా మరొక వాహనాలను ఓవర్టేక్ చేస్తూ వెళ్లడంతో పలువురు వాహనదారులు కూడా ఇబ్బందులు ఎదురయ్యాయని స్వయంగా మీడియాకు తెలిపారు ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి మాచర్ల డిపో నుండి వస్తున్న గుంటూరు వెళ్ళే ఆర్టీసీ బస్సులు డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించి వేగాన్ని తగ్గించి ప్రమాదాలకు గురి కాకుండా చూడాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు కోరుతున్నారు

# ముక్కొల్లులో సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు శిక్షణ

--ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో పంటల బీమాలో చేరాలని సూచించిన వ్యవసాయ అధికారులు



**కిర్లంపూడి, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామంలో ఆత్మ బ్లాక్ పెద్దాపురం వారి సౌజన్యంతో ఏవో నాగం సుధామాధురి ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయం,సాగు విధానాలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ శర్మ పాల్గొని ఎల్‌నినో ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో వరి సాగులో నీటి యాజమాన్యంపై రైతులకు అవగాహన కల్పించారు.తక్కువ కాలపరిమితి గల వరి రకాలను సాగు చేయాలని,కాంప్లెక్స్ ఎరువులను ఆఖరి దమ్ములో మాత్రమే వేయాలని సూచించారు.వరి పంటలో కలుపు నివారణ,పురుగులు తెగుళ్ల నియంత్రణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దాపురం మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావం ఉన్నందున రైతులందరూ ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పంటల బీమా పథకం)లో చేరాలని సూచించారు. కాకినాడ జిల్లాలో వరి, పత్తి పంటలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.వరి పంటకు రూ.760,పత్తి పంటకు రూ.2,000 ప్రీమియంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు.రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయ అధికారి సంజీవ్ మాట్లాడుతూ మెరక పొలాల్లో ఆరుతడి పంటలైన అపరాలు, మొక్కజొన్న సాగు చేయాలని రైతులకు సూచించారు.వ్యవసాయ అధికారిణి సుధా మాదిరి మాట్లాడుతూ ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ విధానాన్ని వివరించారు.రైతులకు అవసరమైన ఎరువులు రైతు సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎన్ సీతారామమూర్తి,ఆకుల సురేష్,వీఏఏ దుర్గాదేవి,జడ్‌బీఎన్ఎఫ్ సిబ్బంది శేషుబాబు,అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో ఘనంగా వీఆర్వో అవసరాల కిషోర్ జన్మదిన వేడుకలు

--ఎమ్మార్వో కె కీర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ సిబ్బంది



**ఏలేశ్వరం, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ఏలేశ్వరంలో వీఆర్వో అవసరాల కిషోర్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో కె కీర్తి కేక్ కట్ చేయించి కిషోర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సహచర రెవెన్యూ అధికారులు,సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కిషోర్ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు,వీఆర్వోలు,కార్యాలయ సిబ్బంది పాల్గొని అవసరాల కిషోర్‌కు శుభాకాంక్షలు తెలియజేసి,ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగు,సీనియర్ అసిస్టెంట్ ఆర్ పొన్నాళ్ళు,రెవెన్యూ సిబ్బంది చందు,వెంకటేష్,వీఆర్వోలు సత్యారావు,భారతి,అనిల్,లక్ష్మణ్,మల్ల శ్రీను,రొంగల శ్రీను,మీరా,రామలక్ష్మి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

# హెల్మెట్, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

సెల్‌ఫోన్ డ్రైవింగ్,ట్రిపుల్ రైడింగ్‌పై భారీ జరిమానాలు

ట్రాఫిక్ 1 సీఐ ఎన్ రమేష్



**కాకినాడ, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్,అతివేగం వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు కాకినాడ ట్రాఫిక్ 1 ఎస్సై ఎన్ రమేష్ తెలిపారు.జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాలతో,అదనపు ఎస్పీ ఎం కిషోర్ బాబు ఆధ్వర్యంలో బుధవారం టౌన్ హాల్ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.సెల్‌ఫోన్ డ్రైవింగ్,మైనర్ డ్రైవింగ్,బైక్ స్టంట్స్,మోడిఫైడ్ సైలెన్సర్ల వినియోగం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని వివరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో సహాయం చేసిన వారికి 'గుడ్ సమరిటన్' పథకం కింద రూ.25 వేల నగదు ప్రోత్సాహకం అందజేస్తారని,ప్రమాదం జరిగిన తర్వాత ఏడు రోజుల వరకు రూ.1.50 లక్షల వరకు నగదు రహిత ఉచిత వైద్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.జీబ్రా క్రాసింగ్ వినియోగం,ట్రాఫిక్ సంకేతాల ప్రాధాన్యతపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 సీఐ ఎన్ రమేష్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559